## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 256 | గురువారం 28- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2/-



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అన్నాడీఎంకేలో విభేదాలకు తెర



**చెన్నై: మే 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి పలువురు ఎమ్మెల్యేలు టీవీకేకు మద్దతు ప్రకటించడం, నలుగురు ఎమ్మెల్యేల రాజీనామాతో ఉక్కిరిబిక్కిరవుతున్న అన్నాడీఎంకేకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. మాజీ మంత్రులు షణ్ముగం, వేలుమణి నేతృత్వంలోని అన్నాడీఎంకే తిరుగువర్గం నేతలు బుధవా రంనాడు పార్టీ ప్రధాన కార్యదర్శి పళని స్వామి తో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. పళనిస్వామికి మద్దతు ప్రకటించారు. అయితే షణ్ముగం మాత్రం ఈ సమావేశంలో పాల్గొన లేదు. అనంతరం అసెంబ్లీలో కలిసే పనిచేస్తా మంటూ ఒక లేఖను స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌కు తిరుగుబాటు వర్గం ఎమ్మెల్యేలు అందజేశారు. తిరుగుబాటు ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఇచ్చిన ఫిర్యాదును పళనిస్వామి వర్గం వెనక్కి తీసుకుంది. పళనిస్వమితో సమావేశానంతరం మీడియాతో వేలుమణి మాట్లాడుతూ, అన్నాడీఎంకేలో చీలిక లేదని, బేధాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. పళనిస్వామికి తాము పూర్తి మద్దతిస్తున్నట్టు చెప్పారు. సమావేశానికి షణ్ముగం రాలేకపోయినా ఆయన అభిప్రాయం కూడా ఇదేనని, ఆయనను కలిసిన తర్వాతే ఇక్కడకు వచ్చామని చెప్పారు. తామందరం ఐక్యంగా ఉన్నామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అన్నాడీ ఎంకేలో నాయకత్వ మార్పు కోరుతూ వేలుమణి, షణ్ముగం నాయకత్వంలో పలువురు ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. టీవీకే ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానానికి తిరుగుబాటు వర్గానికి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు మద్దతుచ్చారు. దీంతో తిరుగుబాటు ఎమ్మెల్యేలను ఫిరాయింపుల చట్టం కింద పదవి నుంచి తొలగించాలని స్పీకర్‌కు పళనిస్వామి వర్గం వినతిపత్రం ఇచ్చింది. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే తిరుగుబాటు ఎమ్మెల్యేలు తిరిగి పార్టీ గూటికి చేరడం, కలిసే అసెంబ్లీ పోరాడతామంటూ ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## క్రైమ్ కౌంటర్' పత్రిక పేరుతో నకిలీ రిపోర్టర్ల హల్చల్..
## ఎడిటర్ కె.వి. ప్రసాద్ హెచ్చరిక







విజయవాడ,మే 27: "క్రైమ్ కౌంటర్" తెలుగు దినపత్రిక పేరును వాడుకుంటూ కొందరు వ్యక్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పత్రికా యాజమాన్యం వెల్లడించింది. సంస్థకు ఎలాంటి సంబంధం లేని కొందరు కేటుగాళ్లు, సొంతంగా నకిలీ గుర్తింపు కార్డులు (Fake ID Cards) తయారు చేయించుకుని క్షేత్రస్థాయిలో తిరుగుతున్నట్లు సమాచారం అందింది.వీరు తాము జర్నలిస్టులమంటూ ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ, పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. పత్రికా రంగానికి కలంకం తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న ఇటువంటి నకిలీ రిపోర్టర్ల పట్ల అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్లు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 'క్రైమ్ కౌంటర్' పత్రిక ఎడిటర్ కె.వి. ప్రసాద్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. కార్డులపై ఉన్న సమాచారాన్ని, క్యూఆర్ కోడ్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే రూపాయి కూడా ఇవ్వవద్దని ఆయన స్పష్టం చేశారు. ఎవరికైనా ఇటువంటి నకిలీ ఐడీ కార్డులు కలిగిన వ్యక్తులు కనిపిస్తే లేదా 'క్రైమ్ కౌంటర్' పేరుతో బెదిరింపులకు పాల్పడితే, వెంటనే ఎడిటర్ కె.వి. ప్రసాద్ (మొబైల్: 9849707349) గారిని సంప్రదించి సమాచారం అందించాలని, లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. మోసగాళ్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## తొలిరోజు ముగిసిన మహానాడు
# పార్టీకి వెలువెత్తిన విరాళాలు



2 లో

### ఇచ్చిన హామీలు మరిచిన
# చరిత్ర నీది.



**అమరావతి, మే 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ జగన్ పూర్తిగా పక్కన పెట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పరిపాలనా దక్షతతో అటు సంక్షేమానికి, ఇటు అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వల్ల వెంటిలేటర్ మీదకు వెళ్లిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 24 నెలల కాలంలోనే చంద్రబాబు మళ్లీ గాడిలో పెట్టారని కొనియాడారు. మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. 'వైసీపీ ఐదేళ్ల పాలనలో పోలవరం ఎడమ

2 లో



## మహానాడులో లోకేశ్ సంచలన నిర్ణయం...

**అమరావతి, మే 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహానాడు వేదికగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రతిపాదన చేశారు. పార్టీ పరంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రతిపాదిస్తూ కీలక చర్చకు శ్రీకారం చుట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదన రాష్ట్ర రాజకీయాల్లోనే కాక జాతీయస్థాయిలో కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది.

2 లో



### మహానాడులో సీఎం చంద్రబాబు
## కీలక వ్యాఖ్యలు

**అమరావతి, మే 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం

2 లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్నక్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## ఇచ్చిన హామీలు మరిచిన చరిత్ర నీది.

కాలువ పనుల్లో కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఇచ్చిన మాట ప్రకారం హంద్రీనీవాకు నీళ్లు ఇచ్చాం. అంతేకాకుండా, రూ. 1,500 కోట్లు ఖర్చు పెట్టి ఈ ఏడాది మొదటి దశలోనే అనకాపల్లి వరకూ గోదావరి జలాలు తీసుకెళ్లేలా పనులు శరవేగంగా పూర్తి చేశాం. వెన్నుపోటు, గొడ్డలిపోటు రాజకీయాల గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి, వారిని దారుణంగా వంచించిన విషయం అందరికీ తెలుసు. గొడ్డలిపోటుకు, వెన్నుపోటుకు నిజమైన పేటెంట్ హక్కు జగన్‌కే దక్కుతుంది. నాడు లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో అడుగడుగునా జగన్ అడ్డుపడ్డారని, అక్రమ కేసులు పెట్టి కూటమి నాయకులను, కార్యకర్తలను తీవ్రంగా వేధించిన కుటిల రాజకీయం నీది. ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా జగన్ మారలేదని, ప్రజలపై పగ పట్టినట్లు వ్యవహరిస్తున్నారు' అని అన్నారు.

## తొలి రోజు ముగిసిన మహానాడు.. పార్టీకి వెల్లువెత్తిన విరాళాలు

**అమరావతి, మే 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహానాడు తొలి రోజు బుధవారం ముగిసింది. తొలిరోజు మహానాడులో వివిధ తీర్మానాలపై 48 మంది నేతలు ప్రసంగించారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీకి దాదాపు రూ.12 కోట్లు విరాళంగా నేతలు అందజేశారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు పార్టీకి రూ.5 కోట్లు విరాళంగా ఇచ్చారు. పార్టీకి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యే భాష్యం రామకృష్ణలు రూ. కోటి చొప్పున విరాళంగా ఇచ్చారు.అలాగే మహానాడులో తొలిసారి ట్రాన్స్‌జెండర్‌కు ప్రసంగించే అవకాశాన్ని పార్టీ కల్పించింది. ఈ మహానాడు వేదికగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పీఏ ట్రాన్స్‌జెండర్ వర్షిణీ ప్రసంగించింది. పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా వచ్చే ఎన్నికల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ప్రకటనపై సర్వత్రా చర్చ నడుస్తోంది. లోకేష్ తాజా ప్రకటనపై పార్టీలోని నేతలతో పాటూ కేడర్ కూడా స్వాగతిస్తున్నారు.

## మహానాడులో లోకేశ్ సంచలన నిర్ణయం...

2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ తీసుకున్న నిర్ణయానికి ఈ ప్రతిపాదన మరింత ప్రాధాన్యాన్ని తీసుకువచ్చిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం, నిర్ణయాత్మక స్థానాల్లో వారికి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ నిర్ణయం ఉందని నాయకులు చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే అంశంతో సంబంధం లేకుండా పార్టీ అంతర్గత వ్యవస్థలోనే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లోకేశ్ ప్రతిపాదించడం విశేషంగా మారింది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా లోకేశ్ ప్రస్తావించారు. టీడీపీ భవిష్యత్తు కార్యాచరణలో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మహానాడు వేదికగా వచ్చిన ఈ ప్రతిపాదనపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.

## చీరాలలో ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు



**చీరాల మే 27 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల రూరల్ మండలం పరిధిలోని శ్రీ చౌడేశ్వరి కల్యాణ మండపంలో తెలుగు జాతి గర్వకారణమైన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గౌతమ్ హ్యాండ్‌లూమ్స్ అధినేత, సీనియర్ టీడీపీ నాయకులు సిద్ది వెంకట బుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆదేశాల మేరకు బుధవారం ఈ కార్యక్రమం జరిగింది.
క్లస్టర్–3 ఇంచార్జి వాడగ రాజబాబు, టీడీపీ గ్రామ అధ్యక్షులు పృథ్వి లలిత మోహన్ నిర్వహణ బాధ్యతలు చేపట్టగా, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ప్రత్యేక ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఇతర ప్రముఖ నాయకుల ప్రసంగాలను కార్యకర్తలు వీక్షించారు.
కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య తనయుడు అమర్నాథ్, చీరాల వ్యవసాయ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్దన్, చీరాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కుంచాల సాంబశివరావు పాల్గొని మహానాడు ప్రాధాన్యత, ఎన్‌టీఆర్ సేవలను గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో రేణుక, సజ్జా బాలనందం, బండారు వెంకట సుబ్బారావు, సజ్జా సాంబశివరావు, దున్న చిన్నారావు, గుత్తి సుబ్రహ్మణ్యం, బూసి రాంబాబు, పృథ్వి వెంకటేశ్వర్లు, పృథ్వి నాగేశ్వరరావు, డా. నాసిక శివాజీ, గొడుగుల రాంబాబు, సజ్జా శ్రీనివాసరావు, ఆసాది వీరలంకారెడ్డి, గవిని సోమయ్య, కోమట్ల అంకమ్మరెడ్డి, దున్న శేషా లక్ష్మి, పింజల శైలజా, పొదిలి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

లో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కార్యకర్తల్లో జోరు తగ్గలేదు..వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు.
చంద్రయ్య స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది..
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలిచింది. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. ఇది చూసే నా చిన్నప్పుడు ఇష్టంగా నడిపిన రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా రాష్ట్రానికి వచ్చింది. 1875 ప్రాంతాల్లో మహానాడు హైబ్రిడ్ సమావేశం జరుగుతోంది. ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి. బెస్ట్ టెక్నాలజీ ప్లస్‌ని ఇక్కడికి తెస్తామని యువతకు విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఐ




**పెద్దవడుగూరు, మే 27 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదినం సందర్భంగా పెద్దవడుగూరు, సీఐ రామసుబ్బయ్య, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రామసుబ్బయ్య, మాట్లాడుతూ త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో పెద్దవడుగూరు మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## బడి పిలుస్తుంది... అందరూ భాగస్వాములవుదాం!
### : బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి డి శ్రీనివాస్



**ది 27 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి డి శ్రీనివాస్ వారి ఛాంబర్ నందు "బడి పిలుస్తుంది,అందరూ భాగస్వాములవుదాం! గోడపత్రికలను ఆవిష్కరించినారు. కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆవుల శ్రీనివాసరావు మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ బిల్లా మోజేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్ డాక్టర్ ఐ శ్రీనివాసరావు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ ఆవల వెంకటేశ్వర్లు అడ్వకేట్ కుర్ర భగవాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి: పెద్దవడుగూరు, సీఐ



**పెద్దవడుగూరు మే 27:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దవడుగూరు సీఐ రామసుబ్బయ్య పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి సూచనల మేరకు బుధవారం పెద్దవడుగూరు, మండలంలోని ముస్లిం మత పెద్దలతో పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామసుబ్బయ్య మాట్లాడుతూ, పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ముస్లిం మత పెద్దలకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సమావేశంలో మండలంలోని ముస్లిం ప్రముఖులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## చీరాలలో రమేష్ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**చీరాల మే 27 (క్రైమ్ కౌంటర్):** చీరాల గడియార స్తంభం కూడలిలో రమేష్ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని చీరాల వన్‌టౌన్ సీఐ సోమశేఖర్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ సోమశేఖర్ మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే సదుద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రయాణికులు, బాటసారులు, సామాన్య ప్రజలకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.
రమేష్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జి. రమేష్ సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు అన్నె భవాని ప్రసాద్, పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ గోపిశెట్టి దేవసహాయం, పాస్టర్స్ యూనియన్ సలహాదారులు రెవరెండ్ డాక్టర్ పేర్లి రత్నరాజు, రిషాన్ జడన్, ల్యాబ్ మేనేజర్ ఆనంద్, సిబ్బంది అక్షయ, మానస, అఖిల, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పమిడిమాళ్ళ కృష్ణకుమారి కి నివాళులర్పించిన డాక్టర్ గజ్జల



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** సత్తెనపల్లి పట్టణానికి చెందిన గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మహేశ్వర్ రెడ్డి సతీమణి పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి మాతృమూర్తి పమిడిమాళ్ళ కృష్ణకుమారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వారి కుటుంబ సభ్యులుఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జూన్ 11 న కొల్లూరు మండలం నందు 20 కంపెనీలతో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు యువతి యువకుల కు మెగా జాబ్ మేళా నందు 12 వందల పైగా ఉద్యోగాలు : జిల్లా కలెక్టర్



ది 27 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) బాపట్ల జిల్లా కొల్లూరు మండల కేంద్రం నందు జూన్ 11 న 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ జిల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిణి యం.మాధవి లతో కలసి జిల్లా కలెక్టర్ మెగా జాబ్ మేళా (క్యాలండర్) ను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారం తో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిణి యం.మాధవి అద్వర్యం లో కొల్లూరు మండలం, గుమ్మడి వీరయ్య సాంబశివరావు ఽ సుంకర అప్పారావు జూనియర్ కళాశాల నందు వచ్చే నెల (జూన్ 11న గురువారం ఉదయం 9 గంటల నుండి) 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ జాబ్ మేళాకు ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, ఇన్నోవా సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్టర్ మైండ్స్, క్యాపస్టన్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో టైర్స్, టాటా వోల్టాస్, ఎంఆర్ఎఫ్, ఫ్లిప్కార్ట్, బిగ్ బాస్కెట్, మరియు హేటిరో డ్రగ్స్ పలు కంపెనీలు హాజరవుతున్నాయి. 1,200 కి పైగా ఖాళీలు ఉన్నాయని, జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ. 10 వేల నుండి–20 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళా కు విద్య హర్హతలు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ టి ఐ, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్, ఎం.బి.ఏ మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్న 18–35 సం.ల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. సంప్రదించవలసిన నంబర్లు: , 9100566581, 9346280289, 9932384374, 9640695229 అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/ yîuÙ పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరములకు టోల్ ఫ్రీ నంబర్: 9988853335 మరియు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.

## బాపట్ల నుంచి పాండురంగాపురం బీచ్ వరకు క్రొత్త హంగులతో రహదారి విస్తరణ : జిల్లా కలెక్టర్



ది 27 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) పర్యాటక ప్రాంతమైన బాపట్ల–పాండురంగాపురం బీచ్ ఆర్ అండ్ బి రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. బాపట్ల నుంచి పాండురంగాపురం బీచ్ వరకు రహదారి విస్తరణ, నిర్మాణ పనులు నూతనంగా మంజూరైన నేపథ్యంలో త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ చెప్పారు. పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ రహదారి ప్రత్యేకతను సంతరించుకోనుందన్నారు. ఈ రహదారి విస్తరణ కార్యక్రమం వేగంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రహదారి అభివృద్ధికి రూ.15.20 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. 2027 జూలై నెల నాటికి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు తాగునీటి పైప్ లైన్లు, విద్యుత్తు లైన్లు పక్కకు మార్చాలని సూచించారు. రేపల్లె డివిజన్ పరిధిలో రూ.5.57 కోట్ల నిధులతో గుంతల రహిత రహదారుల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల నిర్వహణ పర్యవేక్షణ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. చీరాల డివిజన్ పరిధిలో సాస్కి ద్వారా మంజూరైన రూ.8.50 కోట్లతో రహదారుల నిర్మాణాలు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పర్చూరులో ఎం డి ఆర్ కింద మంజూరైన రూ.10.50 లక్షల నిధులు, ఇంకొల్లులో రూ.21.35 లక్షలు, చీరాలలో రూ.11.47 లక్షలతో రహదారులు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

చీరాలలో ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలను త్వరగా నిర్మించి, వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ చెప్పారు. భవన నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యంపై ఆయన ఆరా తీశారు. ఏపీఎంఐడిసి ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు పనిచేయాలని సూచించారు. ఆటిజం సెంటర్, భవిత సెంటర్ త్వరగా పూర్తిచేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 12 భవనాలకు నిర్మాణాలు మొదలు కాకపోవడంపై ఆరా తీశారు. స్థల సమస్యలు ఏర్పడటంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు స్థలాల గుర్తింపు చేపట్టాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తాగునీరు సరఫరా చేయాలని పలు సూచనలు చేశారు. మంచినీటి పథకాల నిర్వహణ, పైపులైన్ల ఏర్పాటుపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ ఉండాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. డి ఎం ఎఫ్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో మరుగుదొడ్ల సమస్య లేకుండా చూడాలన్నారు. సామాజిక అవసరాలలో తాగునీటితోపాటు మరుగుదొడ్లు ప్రాధాన్యత ఉందన్నారు. సచివాలయాలలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సేవలను ఈ డబ్ల్యూ ఐ డి సి, ఏపీఎంఐడిసి, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు వినియోగించుకోవాలన్నారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైతే పనులు నిలిపివేయడం మంచి పద్ధతి కాదని, సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, ఏ పి ఎమ్ ఐ డి సి, ఆర్డబ్ల్యూఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ, డీఈవో, అనుబంధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా సమన్వయకర్త డాక్టర్ గజ్జల



క్రైంకౌంటర్ కోటేశ్వరావు సత్తెనపల్లి నియోజకవర్గం : లక్కరాజు గార్లపాడు డొంక రోడ్లకు మహర్దశ

సత్తెనపల్లి రూరల్ మండలం లక్కరాజు గార్లపాడు గ్రామంలో పొలాలకు వెళ్లే డొంక రోడ్లు సరిగ్గా లేవని గ్రామంలోని వైసిపి నాయకులకు తెలియజేసిన రైతన్నలు సమస్యను వైసిపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి కి తెలియజేసిన నాయకులు

వెంటనే స్పందించిన సుధీర్ భార్గవ రెడ్డి గ్రామంలోని రైతులు వారి పొలాలకు వెళ్లే రోడ్లను సరిచేసుకొనుటకు 200 సిసి ప్లాక్లెన్ ను వారికి అందుబాటులో ఉంచి స్వయంగా పనులను ప్రారంభించారు.

సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నందుకు రైతులు గ్రామ నాయకులు

డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తాడికొండ నియోజకవర్గ పరిధిలో క్లస్టర్ల వారిగా 10 ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిస్తున్న వర్చ్యువల్ మహానాడు –2026 కార్యక్రమాన్ని క్లస్టర్స్ 3,4,5 తాడికొండ మండలం తాడికొండ, తాడికొండ క్రాస్–రోడ్డు, లాం చలపతి ఇంజనీరింగ్ కాలేజీ లలో నిర్వహించగా ఆయా చోట్ల పాల్గొని స్వర్గీయ నందమూరి తారకరావుకి నివాళులర్పించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహానాడు కార్యక్రమాన్ని వీక్షించిన తాడికొండ శాసన సభ్యులు లిశ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ . అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన మహానాడు కీ–చైన్స్ కార్యకర్తలకు పంపిణీ చేసారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన కొమ్మలపాటి శ్రీధర్




క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : రాష్ట్ర ప్రజలకు, పల్నాడు జిల్లా ప్రజలకు, పెదకూరపాడు నియోజకవర్గ ఐదు మండలాల ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు, కొమ్మాలపాటి శ్రీధర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్మలపాటి మాట్లాడుతూ త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ఐదు మండలాల ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## జనాభా లెక్కల సర్వేలో పాల్గొన్న ఈ ఓ పి ఆర్ డి శరత్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలంలో జనాభా లెక్కల సర్వేలో బుధవారం పాల్గొన్నారు పెదకూరపాడు మండల ఈవోపీఆర్డి శరత్ బాబు. ఈ సందర్భంగా ఎన్యుమినేటర్లతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల వివరాలు సేకరించారు . ఆయన వెంట సచివాలయ సిబ్బంది బాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైస్సార్సీపీ నేతలు.!!





తాడేపల్లిగూడెం, మే 27 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ వైస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పలువురు పార్టీ నాయకులు తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీలు చితంభేరెడ్డి, భాస్కర్ రెడ్డితో పాటు వైస్సార్సీపీ నేతలు శేషానంద రెడ్డి, పాస్కం రంగస్వామి, గోవర్ధన్ తదితరులు వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో నేతలు పలు రాజకీయ, స్థానిక అంశాలపై అధినేతతో చర్చించినట్లు సమాచారం.

# నేడు అన్న ఎన్టీఆర్ జయంతిని జయప్రదం చేద్దాం బ్రహ్మయ్య



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నేడు ఎన్టీఆర్ జయంతిని పెదకూరపాడు మండల వ్యాప్తంగా ఘనంగా జయప్రదం చేయాలని పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య బుధవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రం పెదకూరపాడు కచేరి సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఎన్టీఆర్ జయంతి వేడుక లు ఉదయం 8:30కు నిర్వహించబడతాయని మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

# వడదెబ్బకు టైలర్ మృతి.. దిక్కుతోచని స్థితిలో కుటుంబం



**వేటపాలెం మే 27( క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని బుచ్చల వారి పాలెం కి చెందిన రహమతుల్లా తీవ్ర ఉష్ణోగ్రతలు అధిక ఎండ వల్ల వడదెబ్బకు గురై మృతిచెందిన విషాద ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. అతి పేద కుటుంబానికి చెందిన రహమతుల్లా వృత్తిరీత్యా టైలర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే ఇటీవల మండుతున్న ఎండలు, తీవ్ర ఉక్కపోత కారణంగా ఆయన ఆరోగ్యం మరింత క్షీణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అయినప్పటికీ కుటుంబ పోషణ కోసం కష్టపడి పని చేసేవాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడదెబ్బ తగలడంతో ఆరోగ్యం ఒక్కసారిగా విషమించి మృతిచెందినట్లు సమాచారం.రహమతుల్లాకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. భార్య దివ్యాంగురాలు కావడంతో కుటుంబ భారం మొత్తం ఆయనపైనే ఉండేది. కుమారుడు పాలిటెక్నిక్ చదివినా ఎటువంటి ఉద్యోగం రాలేదు దివ్యాంగురాలైన తల్లికి తోడుగా ఇంటి వద్దనే ఉండేవాడని గ్రామస్తులు వెల్లడించారు. ఇంటి ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండటంతో ప్రస్తుతం కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రహమతుల్లా మృతి పట్ల గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఇందిరమ్మ కాలనీ నందు సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరిన జనసేన పార్టీ రుద్రాల రవి.




**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా దుర్గి పట్టణం నందు జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగానే ప్రజల సమస్యలు పరిష్కరించడం కొరకు అందుకు ప్రయత్నం చేస్తూ,స్థానిక ఇందిరమ్మ కాలనీ వాసుల కష్టాలు తీర్చడానికి ఈరోజు పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ గౌరవ కృష్ణ తేజ గారిని కలిసి ఇందిరమ్మ కాలనీవాసుల కష్టాలను దుర్గి పట్టణ జనసేన అధ్యక్షులు రుద్రాల రవి ఆయనకు వివరించడం జరిగింది, వారితోపాటు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ కృష్ణ తేజ గారు తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన నిధులు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.

# బాపట్లలో ఘనంగా ప్రారంభమైన 'డిజిటల్ మహానాడు' పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు





**ది 27 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గంలో "డిజిటల్ మహానాడు" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో స్థానిక 'వి కన్వెన్షన్ హాల్' లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి డిజిటల్ మహానాడు పండుగను అధికారికంగా ప్రారంభించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని బాపట్ల శాసనసభ్యులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బాపట్ల నియోజకవర్గం డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా బాపట్ల మండలం ముత్తాయ పాలెం లోటస్ పాండ్ రిసార్ట్, బాపట్ల కాపు కళ్యాణ మండపం, బాపట్ల మండలం అప్పికట్ల శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరుగుతున్న డిజిటల్ మహానాడు కార్యక్రమాలలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కార్యకర్తలు నాయకులతో కలిసి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

# అక్రమ ఇసుక క్వారీలపై విజిలెన్స్--రెవెన్యూ సంయుక్త తనిఖీలు

## బోయినవారిపాలెం, పందిళ్లపల్లిలో కొనసాగిన పరిశీలనలు





**చీరాల, మే 27 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఒంగోలు రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ ఆధ్వర్యంలో చీరాల, వేటపాలెం మండలాల్లో సంయుక్త తనిఖీలు కొనసాగుతున్నాయి. అసిస్టెంట్ డైరెక్టర్, రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అసిస్టెంట్ జియాలజిస్ట్ సీహెచ్. సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు.

మంగళవారం చీరాల మండలం బోయినవారిపాలెంలో కొనసాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల ప్రాంతాలను విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. బుధవారం వేటపాలెం మండలం పందిళ్లపల్లి పరిధిలోని కడవకుదురు ఎర్రగేటు సమీపంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.

వేటపాలెంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయుడు నాగార్జునరెడ్డి బాపట్ల, చీరాల ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ గనులు, భూగర్భ శాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిర్యాదుపై పూర్తి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఒంగోలు రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్‌ను గనుల శాఖ ఆదేశించింది. దీనిలో భాగంగా చీరాల, వేటపాలెం తహశీల్దార్లతో పాటు ఫిర్యాదుదారుడు నాగార్జునరెడ్డికి కూడా నోటీసులు జారీ అయ్యాయి.

ఫిర్యాదులో బాపట్ల మండలం వెదుళ్లపల్లి గ్రామంలో చెవిటి, మూగ పిల్లల హాస్టల్ వెనుకభాగంతో పాటు చీరాల నియోజకవర్గ పరిధిలో కనీసం పది ప్రాంతాల్లో ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఏప్రిల్ 9న వేమూరులో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ ఇసుక తవ్వకాలపై ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో మార్పు కనిపించడం లేదని నాగార్జునరెడ్డి ఆరోపించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించడం లేదని విమర్శించారు. ఇసుక మాఫియాకు కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ తవ్వకాల ప్రాంతాల్లో సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజిలెన్స్ అధికారులను కోరారు.

నెలరోజుల క్రితం నిర్వహించిన తనిఖీలలో ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూముల్లో సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో అక్రమ తవ్వకాలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించినట్లు సమాచారం. సర్వే నంబర్లు 207/20, 207/21లో ఒక ఎకరంలో 5,502 క్యూబిక్ మీటర్లు, 207/16 నుంచి 19 వరకు రెండు ఎకరాల్లో 8,839 క్యూబిక్ మీటర్లు, 206/12 నుంచి 14 వరకు ఒకటిన్నర ఎకరంలో 7,892 క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమంగా తవ్వినట్లు నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.

అలాగే చీరాల మండలం బోయినవారిపాలెం సర్వే నంబర్లు 48, 49, 50తో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా భారీ యంత్రాల సహాయంతో పద్ధతిశీలంగా ఇసుక తవ్వకాలు జరిగినట్లు జిల్లా మైనింగ్ అధికారులు గుర్తించినట్లు సమాచారం.

బుధవారం జరిగిన సంయుక్త తనిఖీలలో అసిస్టెంట్ జియాలజిస్ట్ సీహెచ్. సురేష్ కుమార్ రెడ్డి, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారులు తన్నీరు కృష్ణవేణి, రమేష్, ఫిర్యాదుదారుడు నాగార్జునరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదులో ప్రధాన ఆరోపణలు అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో నిరంతరం వైరల్ అవుతున్నాయని, ట్రాక్టర్లు, టిప్పర్లు రాత్రింబవళ్లు ఇసుక తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కొంతమంది పోలీసు అధికారులు కూడా ఈ దందాలో భాగస్వాములయ్యారని ఆరోపించారు.

డ్రోన్ పర్యవేక్షణ, చెక్‌పోస్టులు వంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతోందని, ప్రభుత్వ భూముల రక్షణలో పరిపాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# శ్రీ నందమూరి రామారావు 103 వ జయంతి సంబరాల సాంస్కృతిక కార్యక్రమాల్లో.. కూచిపూడి నృత్యం ప్రదర్శించిన లిఖిత రెడ్డి...

### ఆశ్చర్యపరిచి అంబరపర్చిన అభినయంతో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం చేసిన విద్యార్థి లిఖితారెడ్డిని అభినందించిన... ముఖ్య అతిథులు...

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:-** ఆర్.కె కళ సంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వ వ్యాఖ్యాత శ్రీ నందమూరి తారకరామరావు 103 వ జయంతి సంబరాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ఉమ్మడి రాష్ట్రం నుండి కూచిపూడి భరతనాట్యం తదితర సాంప్రదాయాల ఉలికి పడే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన జెఎస్ డాన్స్ స్టూడియోలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని లిఖితారెడ్డి. కూచిపూడి నృత్యం అందర్నీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శించింది. ప్రదర్శించిన చిన్నారికి జ్ఞాపకతో పాటు మెడల్ తో పాటు సర్టిఫికెట్ ముఖ్య అతిథులు అందజేశారు. చిన్నారికి మంచి భవిష్యత్తు ఉందని తల్లిదండ్రులను అభినందించారు అదేవిధంగా నృత్యం నేర్పిన గురువు శేఖర్ ప్రపంచ అవార్డు గ్రహీత ను ఈ సందర్భంగా అభినందించారు



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganarna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 176 గురువారం 28- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జ్‌లు
- నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కంభం లింగారెడ్డి కాలేజీ సమీపంలో లారీ బోల్తా



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.... కంభం మండలంలోని లింగారెడ్డి కాలేజ్ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఉరవకొండ నుంచి మదనపల్లెకు టమాటా లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఎటువంటి గాయాలు కాలేదు. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లారీ ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు......

## భగత్ సింగ్ కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత



క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా... మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ సునీత , జనగణన మరియు కాలనీ పట్టాల విషయంలో భాగంగా ఈరోజు పర్యటించడం జరిగింది రెవెన్యూ అధికారులు ఐ=ూ శివరాం రెడ్డి, మరియు ఎమ్మార్వో చిరంజీవి , సచివాలయం సిబ్బంది 16వ మాజీ కౌన్సిలర్ హర్షిత బాబి 16 వార్డు ఇన్చార్జి చల్లగాలి విద్యాసాగర్ సీనియర్ టిడిపి నాయకులు కాయకాకుల తిరుపతయ్య సీనియర్ నాయకులు పంట చిన్న సుబ్బారావు పొన్నతోట శ్రీనివాస్ ఆచారి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది....

## అకాల వర్షంభారీగా ఆస్తి నష్టం



క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,ఆదిఆంధ్రకాలనీ సమీపాన ఉన్న ఇందిరమ్మ కాలనీ లో నివాసం ఉంటున్న అక్కిలిగుంట.మార్తమ్మ ఛ/శీ మల్లికార్జున వారి నివాసము నిన్న కురిసిన అకాల వర్షానికి ,ఈదురు గాలులకు ఇల్లు మొత్తం పూర్తిగా చల్లాచెదురై నిరాశ్రయులయ్యారు. వీరు దళిత వర్గానికి చెందిన రోజువారి కూలీగా పని చేసుకుంటూ జీవితాన్ని కొనసాగించేవారు. ఆస్తి నష్టం వారికి తీర్చుకోలేని లోటు. అధికారులుస్పందించి బాధితులకు అండగా నిలబడి ఆర్థికంగా ఆదుకోవాలని చెప్పి అధికారులను వేడుకున్నారు.

## టెన్త్ షార్ట్ మార్కుల మెమోలు విడుదల

పదో తరగతి షార్ట్ మార్కుల మెమోలను విడుదల చేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మెమోలు పాఠశాలల లాగిన్లలో అందుబాటులో ఉన్నాయని, ప్రధానోపాధ్యాయులు వాటిని డౌన్‌లోడ్ చేసి సంతకం, సీల్‌తో విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత వివరాల్లో ఏవైనా తప్పులుంటే, ఈ నెల 29 నుంచి జూన్ 4 వరకు మార్పులు చేసుకునే అవకాశం ఇచ్చామని తెలిపారు.



## మహానాడు కార్యక్రమం

ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,మహానాడు-2026 సందర్భంగా నగరంలోని 24వ డివిజన్ బండ్లమిట్ట లో శుభం కన్వెన్షన్ హాల్ లో వర్చువల్ కార్యక్రమం బుధవారం జరిగింది.ఈకార్యక్రమంలోఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## - మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం! ఎం ఎల్ ఏ కావ్య క్రిష్ణారెడ్డి



- కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ,ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో పడవ బోల్తా ఘటనలో మృతి చెందిన బాలమురళి, కొమరి గోవిందు మృతదేహాలకు పోస్టుమార్టంజరిగింది.మృతుల కుటుంబ సభ్యులను ఎం ఎల్ ఏ కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే కావ్య సముద్రంలో పడవల బోల్తా ఘటనలో ఇద్దరు మృతిచెందడం, మరో ఇద్దరు గల్లంతు కావడం కలిచివేసింది. మృతుల కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 5లక్షలను ఎక్స్ గ్రేషియా అందిస్తాం అని చెప్పారు.బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## మహానాడు సందర్భంగా తాడిశెట్టి తనయుల అన్నదానం



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మహానాడు ను పురస్కరించుకొని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ తనయులు తాడిశెట్టి ఉత్తేజ్, తాడిశెట్టి ఉల్లాస్ లు గుంటూరు నగరంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తాడిశెట్టి ఉత్తేజ్, తాడిశెట్టి ఉల్లాస్ లు మాట్లాడుతూ.. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన మహా పర్వదినం మహానాడు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నంరాజు సాయిరాం, సంబరాసు వాసు, వెచ్చా కృష్ణమూర్తి, పోతురాజు, వెంకట్, స్టేషన్ బాబు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



కందుకూరు టౌన్ క్రైం కౌంటర్ ప్రతినిధి, ఇస్లాంలో అత్యంత పవిత్రమైన పండుగ బక్రీద్ శుభాకాంక్షలను ముస్లిం సోదర సోదరీమణులకు వైయస్సార్సీపి ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ విశిష్టమైన ప్రాముఖ్యత కలిగిన త్యాగనిరతికి, బలిదానానికి,దానధర్మాలకు ( ఖుర్బానీ)ప్రతీకా అని అన్నారు. ప్రవక్తకు ప్రత్యేకమైన బక్రీదు రోజున ముస్లిం సోదరులందరూ నమాజ్ లో పాల్గొని అల్లా కృపకు పాత్రులు కావాలని కోరారు.అందరూ అల్లా దయ కరుణ ప్రేమకు ప్రతీకగా జరిగే బక్రీదు పండుగశుభాకాంక్షలను తెలియజేశారు.

## ఘనంగా మహానాడు భారీగా హాజరైన పార్టీ శ్రేణులు



గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,మండల కేంద్ర మైన గుడ్లూరు లో వర్చువల్ గా నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి మండలలో ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, మహిళలు హాజరయ్యారు. క్లస్టర్ 8,9 లలో స్థానికంగా ఉన్న 2 కళ్యాణ మండపాలు పూర్తి స్థాయిలో నిండిపోయాయి. డిజిటల్ స్క్రీన్ ల పై మహానాడు కార్యక్రమాన్ని పార్టీ స్థానిక నేతలు తో కలిసి కార్యకర్తలు, అభిమానులు వీక్షించారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గుడ్లూరు మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవులు, కాకుమాను మాధవరావు,రావూరి వేణు, పువాడి వేణు, దామా వెంకటేశ్వర్లు, చెన్నారెడ్డి మహేష్, చిత్తారు మల్లికార్జున, కారసాల శ్రీనివాసులు, స్థానిక గ్రామాల నేతలు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు కార్యక్రమం లో పాల్గొన్నారు. అందరికి బోజన ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు మహానాడు కార్యక్రమం తెలుగు తమ్ముళ్ళ లో ఉత్సాహం నింపింది.

## మార్కాపురం జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు షేక్. ఇర్ఫాన్

క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....త్యాగానికి, కరుణకు చిహ్నమైన బక్రీద్ పండుగను గిద్దలూరు నియోజకవర్గం మరియు మార్కాపురం జిల్లా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని గిద్దలూరు నియోజకవర్గ మైనారిటీ యువ నాయకుడు షేక్. ఇర్ఫాన్ ఒక ప్రకటనలో కోరారు. సమాజంలో సోదరభావం, శాంతి పెంపొందాలని ఆకాంక్షిస్తూ గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన 'ఈద్ ముబారక్' తెలియజేశారు....



# బూత్ లెవెల్ ఏజెంట్ లను అధికారికంగా ఆర్థరైజ్ చేయాలి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణరాష్ట్రంలో జరుగుతున్న సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలను సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందించడం జరిగినది. రాజకీయ పార్టీలు సమర్పిస్తున్న బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను అధికారికంగా ఆర్థరైజెడ్ చేసి బి.యల్.ఏ లకు గుర్తింపు కార్డులు మంజూరు చేయవలసినదిగా ఈ సందర్భంగా కోరారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు (దీూా) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు తనిఖీ చేసేటప్పుడు ఖచ్చితంగా రాజకీయ పార్టీల ప్రతినిధులైన బి.ఎల్.ఏ లను కూడా తమ వెంట పెట్టుకుని వెళ్లే విధంగా ఎలక్ట్రోల్ ఆఫీసర్ గైడ్ లెన్స్ ఇవ్వాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో నియోజకవర్గంలోని అన్ని మండలాల బూత్ లెవెల్ ఏజెంట్లను పూర్తి వివరాలు ఫోటోలతో సహా సమర్పించడం జరిగినది. బూత్ లెవెల్ ఏజెంట్ల పత్రాలను అందజేసిన ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాశం కొండయ్య, జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గేరా మనోహర్,ప్రచార రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ మదన్మోహన్ రెడ్డి, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు షేక్ రహీం, బీసీ సెల్ కానాల ప్రసాదు, కొత్తా.మహేష్,షేక్ సుల్తాన్, కరేటి సుబ్బారావు, నాగూరు తదితరులు పాల్గొన్నారు.

# గడువు లోగాపోర్ట్ పనులను పూర్తి చేయాలి! కలెక్టర్ రాజా బాబు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,**ప్రకాశం జిల్లాకు తలమానికంగా మారనున్న రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేసేలా చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ,పి.రాజాబాబు, సంబంధిత పోర్టు అధికారులను బుధవారం ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి లతో కలసి రామాయపట్నం పోర్టును సందర్శించి, పోర్టు నిర్మాణ పనులను, పోర్టు నిర్వాసితులకు నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను పరిశీలించి, సంబంధిత పనులు నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేసేలా చర్యలనుచేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత జిల్లా కలెక్టర్ రామాయపట్నం పోర్టు పరిధిలోని కర్లపాలెం గ్రామ నిర్వాసితులకు తెట్టు వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీని సందర్శించి నిర్మాణ పురోగతిని పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తెట్టు నుండి పోర్టు వరకు చేపడుతున్న రైల్వే లైన్ పనులను పరిశీలించారు. తదుపరి సాలిపేట లోని ఎస్.టి కాలనీ ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాలిపేట లోని రమణయ్య కు చెందిన రొయ్యల హేచరీని పరిశీలించారు. తదుపరి పోర్టు పరిపాలనా భవన నిర్మాణాన్ని, పోర్టు నిర్మాణ పనులను పరిశీలించి పోర్టు నిర్మాణ పనుల పురోగతి, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతిని అధికారులు, పోర్టు నిర్మాణ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు. పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వారిని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ చేవూరు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్' ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించడంతో పాటు ఎంత శాతం ప్రక్రియ పూర్తి చేసారు, ఏ విధంగా చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దని, వంద శాతం ఓటర్ల మ్యాపింగ్ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అత్యంత పారదర్శకత, నాణ్యత ఉండాలని, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ, ఈ రోజు రామాయపట్నం పోర్టు పరిధిలో చేపడుతున్న నిర్మాణ పనులను, అలాగే చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను పరిశీలించేందుకు జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ వారితో కల్సి రావడం జరిగిందన్నారు. పోర్టు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, నిర్మాణ పనులన్నీ శరవేగంగా జరుగుచున్నవని తెలిపారు. నిర్దిష్టమైన గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేసేలా పనులు చేపట్టడం జరుగుచున్నవన్నారు. గ్రామస్థులతో, పోర్టు అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ కు సంబంధించిన యాప్ పని విధానాన్ని కూడా పరిశీలించడం జరిగిందని, సంబంధిత యాప్ కూడా బాగా పనిచేస్తున్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో దాదాపు 80 శాతం మేర స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని తెలిపారు. పోర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మ్యారీ టైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, తహసిల్దార్ శ్రీ బాల కిషోర్, నవయుగ సంస్థ ప్రతినిధులు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

.

# ఎంపి మాగుంటను కలిసిన ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి** , నగరం లోని మాగుంట కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిను ఆర్డీవో తూమాటి చంద్రశేఖర్ నాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బోకే ను అందజేశారు.

# మాజీ సిఎం జగన్ ను కలిసిన వైసిపి ఇన్చార్జి బుర్రా



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ను మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ బుధ వారం కలిశారు.

## ప్రజల ముందుకు రెండేళ్ల విజయాలు: అచ్చెన్న

కార్యకర్తే అధినేత అని ప్రపంచానికి చాటి చెప్పే మహావేదికే టీడీపీ మహానాడు అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయాలను మహానాడు వేదికగా ప్రజల ముందు ఉంచుతామని ఆయన తెలిపారు. స్త్రీశక్తి నినాదంతో నవశకానికి నాంది పలికే మహానాడులో అభివృద్ధి విఘాత రాజకీయలను ఎండగడతామని చెప్పారు. మహిళా శక్తి, యువశక్తి, రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో మహానాడు-2026 కొత్త దిశగా ముందుకు సాగుతుందన్నారు.

# ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మహారత్న సంస్థలో అరుదైన అవకాశం




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**సాంకేతిక విద్యలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పుతూ విద్యార్థులను జాతీయ స్థాయి అవకాశాల వైపు దారితీస్తున్న ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల మరో విశిష్ట విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. కళాశాలకు చెందిన మూడవ సంవత్సరం , నాలుగవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ ప్రఖ్యాత మహారత్న ప్రజారంగ సంస్థ అయిన (బిహెచ్ఇఎల్), హైదరాబాద్‌లో నిర్వహించబడుతున్న ప్రతిష్ఠాత్మక ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి ఎంపిక కావడం కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది.

భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా నిలిచిన బిహెచ్ఇఎల్‌కు “మహారత్న” హోదా లభించడం ఆ సంస్థకు ఉన్న విశ్వసనీయత, సాంకేతిక ప్రతిభ, జాతీయ స్థాయి ప్రాధాన్యతకు నిదర్శనంగా భావిస్తారు. విద్యుత్ ఉత్పత్తి, భారీ యంత్రాల తయారీ, ఎనర్జీ, రక్షణ, రైల్వేలు వంటి కీలక రంగాల్లో దేశానికి సేవలందిస్తున్న ఈ మహారత్న సంస్థలో ఇంటర్న్‌షిప్ అవకాశం రావడం విద్యార్థుల ప్రతిభకు లభించిన గొప్ప గుర్తింపుగా విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, “విద్యార్థులను కేవలం డిగ్రీలకే పరిమితం చేయకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దడమే మా లక్ష్యం. బిహెచ్ఇఎల్ వంటి మహారత్న సంస్థలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక కావడం మా విద్యార్థుల ప్రతిభకు, అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనం. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుకునేలా కళాశాల తరపున ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగిస్తాం” అని తెలిపారు.

ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులు ఆధునిక ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ టెక్నాలజీ, ప్రొడక్షన్ ప్రాసెసెస్, కార్పొరేట్ వర్క్ కల్చర్, సేఫ్టీ స్టాండర్డ్స్ వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందనున్నారు. అంతేకాకుండా పరిశ్రమల్లో వాస్తవ పరిస్థితుల్లో పని చేసే అనుభవం, సాంకేతిక నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్ మరియు ప్రొఫెషనల్ సామర్థ్యాల అభివృద్ధికి ఈ ఇంటర్న్‌షిప్ ఎంతో దోహదపడనుంది. భవిష్యత్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, ఉన్నత విద్య, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ ఉద్యోగ అవకాశాల్లో ఈ అనుభవం విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపును తీసుకురానుంది. విద్యార్థుల ఈ అరుదైన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక వర్గం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభతో కళాశాల ఖ్యాతి మరింత పెరిగిందని, భావితరాలకు వారు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

సాంకేతిక విద్యను పరిశ్రమల అవసరాలకు అనుసంధానం చేస్తూ ప్రతిభావంతులైన ఇంజనీర్లను తీర్చిదిద్దడంలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలమరోసారి తన ప్రత్యేకతను చాటుకుందని విద్యా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

# తక్కువ వ్యయంతోనే నాణ్యమైన వైద్యసేవలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 27:** వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం ద్వారా తక్కువ వ్యయంతోనే నాణ్యమైన వైద్యసేవలు అందించే వీలుంటుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వ్యాధులు, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో మయూరి టెక్ పార్క్‌లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో మంగళవారం నిర్వహించిన ఏఐ సేవల సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా 'మెడ్‌టెక్ చాలెంజ్' విధానంలో వైద్యసేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉపయోగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మార్గదర్శక రాష్ట్రం (లైట్ హౌస్ స్టేట్)గా నిలిచిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఏఐ ఆధారిత రోగ నిర్ధారణ సేవలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. దీంతో వ్యాధి నిర్ధారణలో కచ్చితమైన ఫలితాలు వస్తాయని, సమయం కూడా ఆదా కావడం వల్ల రోగులకు వీలైనంత త్వరగా నాణ్యమైన వైద్యం అందించవచ్చని తెలిపారు. దీనివల్ల రోగులపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందన్నారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన వైద్యం అందించేందుకు వీలుగా స్టార్టప్‌లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 8 సంస్థలకు ప్రోత్సాహకాలు.. మెడ్‌టెక్ చాలెంజ్ ద్వారా దేశవ్యాప్తంగా అత్యుత్తమ ఆవిష్కరణలు చేసిన 18 స్టార్టప్‌లను ఎంపిక చేసి... వారు తయారు చేసిన పరికరాల ద్వారా రాష్ట్రంలోని 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సాంకేతికతను పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన 8 సంస్థలను ఎంపిక చేసి నగదు ప్రోత్సాహాలు, ప్రశంసా ప్రతాలు అందిస్తున్నట్టు వెల్లడించారు.ఆరోగ్య రంగంలో ఏఐని వినియోగించడంలో ఏపీ ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలకు ఆదర్శనంగా నిలిచిందని నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్ఏ) జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్ వాస్క వెల్లడించారు. వైద్య సేవల్లో దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత ఆవిష్కరణలను వైద్య సేవల్లో ఉపయోగించిన ఏపీ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళి! ఎం ఎల్ ఏ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**మహానాడు తొలిరోజు కందుకూరు నియోజకవర్గంలో అట్టహాసంగా సాగింది. ఈ ఏడాది మహానాడును వర్చువల్ గా నిర్వహిస్తుండడంతో.శ్రీ నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో ప్రత్యేక వేదికలు ఏర్పాటుచేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ప్రతిచోటా అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువకులు, అన్నఅభిమానులు వేలాదిగా తరలివచ్చి వేడుకల్లో పాలుపంచుకున్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా, ఆయనను స్మరించుకుంటూ ఘనంగా బుధవారం నివాళులు అర్పించారు. పట్టణంలో వెంగమాంబ, ఎస్ వి ఎస్ లక్ష్మీతిరుమల, అలావారి కళ్యాణ మండపాల్లో మహానాడు నిర్వహించారు. లింగసముద్రంలో వేముల అంజయ్య కళ్యాణమండపం, ఉలవపాడులో భోగినేని చెంచురామానాయుడు కళ్యాణమండపం, గుడ్లూరులో గుండా ఆదిశేషయ్య వరలక్ష్మమ్మ కళ్యాణమండపం, గొల్ల కంటయ్య లక్ష్మమ్మ కళ్యాణ మండపాల్లో జరిగిన వేడుకలకు పసుపు తమ్ముళ్లు పోటెత్తారు. లక్ష్మీ తిరుమల కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. తరువాత నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్లలో జరిగిన వేడుకలకు ఆయన హాజరై, అక్కడ కార్యక్రమాలను పరిశీలించడంతోపాటు శ్రేణులను ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్, ఇతర నేతల ప్రసంగాలు, రాజకీయ తీర్మానాలు, ఇతర కార్యక్రమాలను... ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా నాయకులు కార్యకర్తలు వీక్షించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరిగాయి. ముందుగా ప్రతిచోట పార్టీ జెండాలను ఆవిష్కరించిన తర్వాత ఎన్ టి ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ సభ్యత్వ కార్డుల ద్వారా, ఎమ్మెల్యే గారు సహా ప్రతి ఒక్కరూ మహానాడులో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఎమ్మెల్యే నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డ తప్పనిసరిగా అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి, ఎవరు ఊహించని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసారన్నారు. కార్యకర్తలకు భోజన వసతులను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమ శీలో నియోజకవర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, మాదాల లక్ష్మీనరసింహం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, వంకాయలపాటి మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, చిలకపాటి మధు, గొంది నరసింగరావు, బొద్దులూరి కొండలరావు, చిత్తారు మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, పోలుబోయిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమోహన్, వాసు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, గ్రామ వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్య పరీక్షలు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోనిలోని ఎస్.వి.ఎస్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం మహానాడు కార్యక్రమం సందర్భంగా వైద్యాధికారి శివ ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం బుధవారంజరిగిశీది. చిన్నచిన్న వ్యాధులకు షుగర్,బీపీ,టెస్టులు దాదాపుగా 110 మంది రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీకే మణిదీపిక, డాక్టర్ శివ,సి.హెచ్.ఓ శివరామయ్య,సూపర్వైజర్ పద్మావతి ఎంఎల్ హెచ్ పి, ఆశలు పాల్గొన్నారు.

# పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి, ?సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఉద్యోగులకు ఉచిత వైద్య సేవల, ఎముకలు, కీళ్ల పరీక్షలతో ఆరోగ్య శిబిరం**







విశాఖపట్నం: ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, పని ఒత్తిళ్ల కారణంగా ఎముకలు, కీళ్ల సమస్యలు అధికమవుతున్నాయని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి అన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె సూచించారు. వైజాగ్‌లోని విఐపి రోడ్ బ్రాంచ్‌లో ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యంతో కలిసి లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్ సంస్థలు మాల్ ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరానికి ఉద్యోగుల నుంచి మంచి స్పందన లభించగా, సుమారు 130 మందికి పైగా ఉద్యోగులు వైద్య సేవలు పొందారు. శిబిరంలో భాగంగా ఉద్యోగులకు చేతి పట్టు బలం పరీక్ష, శరీర బరువు-ఎత్తు నిష్పత్తి పరీక్ష, రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పరీక్ష, యాదృచ్ఛిక రక్తంలో చక్కెర స్థాయి పరీక్ష, రక్తపోటు పరీక్ష, ఎముకల సాంద్రత పరీక్షలతో పాటు శరీర నిర్మాణ విశ్లేషణ వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వైద్యులు, పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి ఉద్యోగులకు సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులపై వ్యక్తిగత సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ, షాపింగ్ మాల్ ఉద్యోగులు ఎక్కువసేపు నిలబడి పనిచేయాల్సి రావడం వల్ల కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తప్పనిసరిగా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిబిర సమన్వయకర్తలు సరోజిని, జయలక్ష్మి, వైద్యురాలు డాక్టర్ రాధిక, పోషకాహార నిపుణులు మాధురి, క్రాంతి, జి.ఎన్.ఎమ్ భాగ్యలత, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రాంతీయ నిర్వాహకుడు నవీన్‌తో పాటు లీ ఫార్మా సిబ్బంది పాల్గొన్నారు...

# వైఎస్ఆర్సిపి నాయకులపై కేసులను ఉపసంహరించు కోవాలి!

## వైసిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యేబుర్రా. మధుసూదన యాదవ్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,**పొగాకు రైతులు గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కి సరైనధర లేక అలమటిస్తున్నామని, ఇప్పటికీ పెట్టుబడి కోసం తెచ్చిన అప్పుల భారంతో కృంగిపోతూ మద్దతు ధర లేక ఆందోళన చేస్తున్న పొగాకు రైతులకు సంఘీభావంగా బోర్డును సందర్శించి పొగాకు రైతుకు మేలు చేయాలని కోరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులను బనాయించడం అత్యంత దుర్మార్గమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణం రైతు ప్రతినిధులపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. రైతుల న్యాయమైన ఆందోళన పక్కదారి పట్టించాలని దురుద్దేశంతో రైతు నాయకుడు అని ముసుగులో ఉన్న అధికార పార్టీ నాయకుడిచేత తప్పుడు రిపోర్టు ఇప్పించి అక్రమంగాకేసులు బనాయించారు. పొగాకు బోర్డు వ్యవహారాలకు ఇతనికి ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నాను. రైతుల పక్షాన నిలబడాల్సిన అధికార పార్టీ నాయకులే దొంగల ముసుగు తొడుక్కొని గిట్టుబాటు ధర రాకపోతే మా ప్రభుత్వానికి ఏమి సంబంధం అంటూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. పొగాకు రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక అప్పుల భారంతో జీవితాలు తారు మారవుతుంటే అధికార పార్టీ నాయకులు రైతుల పైన అబండాలు



వేస్తూ అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ముమ్మాటికి ఇది రైతు వ్యతిరేక చర్య రైతు పచ్చగా ఉండాలని భావించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతు ప్రతినిధులపై పెట్టిన ఈ అక్రమ కేసులను ఎత్తివేయకపోతే అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

# వైన్ షాపులు, బార్లలో ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,పట్టణంలోని శ్రీ బాలాజీ బార్ అండ్ రెస్టారెంట్, అమరావతి వైన్స్, జేకే వైన్స్‌లలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు శంకరయ్య , అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్ ఏ ఈ ఎస్ రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. మౌలాలి , ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె. తేజేశ్వర్ , సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీల అనంతరం అధికారులు మాట్లాడుతూ తనిఖీ చేసిన వైన్ షాపుల్లో ఎటువంటి డైల్యూషన్ జరగలేదని, అన్ని షాపుల్లో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయిస్తున్నారని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు.



# ప్రజలందరికీ అందుబాటులో పీఎం వాణి: పెమ్మసాని

**క్రైం కౌంటర్ న్యూస్,మే 27:** ప్రజలకు ఇంటర్నెట్‌ను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ పీఎం వాణి (ప్రధానమంత్రి వైఫై యాక్సెస్ నెట్‌వర్క్ ఇంటర్‌ఫేస్) సేవల్లో కీలక మార్పులు చేపట్టింది. ల్యాప్‌ట్ప?పలు, ఇతర పరికరాల్లో వైఫైను ఉపయోగించేందుకు క్యూఆర్ కోడ్ ఆధారిత లాగిన్ పద్ధతిని అందుబాటులోకి తెచ్చింది. వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా 15, 30, 60 నిమిషాల కాలపరిమితి గల చిన్న వైఫై ప్లాన్లను ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ టెలికమ్యూనికేషన్స్ శాఖ అధికారుల ఇటీవల విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. 'ప్రజలందరికీ పబ్లిక్ వైఫ్తై సవలను అందించడానికి పీఎం వాణి మనకున్న అద్భుతమైన వేదిక. ఇప్పుడు దీని వాడకాన్ని మరింత సులభం చేస్తున్నాం' అని మంత్రి పెమ్మసాని తెలిపారు.

# చంద్రబాబు నిప్పులాంటి మనిషి

**క్రైం కౌంటర్ న్యూస్,మే 27:** 'చంద్రబాబు నిప్పులాంటి మనిషి. ఆయనను పట్టుకుంటే మాడి మసైపోతారు' అని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న అన్నారు. టీడీపీ మహానాడు గురువారం నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్‌టౌన్‌లోని సీతమ్మవారి పాదాల వద్ద సుమారు రూ.18 లక్షల వ్యయంతో ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్ ఫొటోలతో 150 అడుగుల భారీ కటౌట్‌ను బుద్దా వెంకన్న ఏర్పాటు చేశారు. ఈ కటౌట్ ప్రారంభం సందర్భంగా మంగళవారం బుద్దా మాట్లాడుతూ ఎన్టీఆర్ జన్మస్థలం, ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రజలందరికీ కనిపించేలా కటౌట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వైఎస్ హయాంలో చంద్రబాబుపై 11 ఎంక్వయిరీలు చేయించినా ఏమీ నిరూపించలేకపోయారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని బుద్దా అన్నారు.

# సినిమా




## నాకు మొదట పెట్టిన పేరు వేరే..

నందమూరి తారక రామారావు జూనియర్ (జూ. ఎన్టీఆర్) తన తాతగారు, దివంగత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు (సీనియర్ ఎన్టీఆర్)తో తనకున్న అమూల్యమైన అనుబంధాన్ని, తన పేరు మార్పు వెనుక ఉన్న చారిత్రక ఘట్టాన్ని ఓ ఇంటర్వ్యూలో వివరించారు. ఓ ఉదయం తాను సీనియర్ ఎన్టీఆర్ గారిని కలవడానికి వెళ్ళిన సందర్భాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ వాతావరణం, అక్కడి దైవత్వం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, గుడిలో ఉన్న అనుభూతి కలిగిందని తెలిపారు. కాషాయ వస్త్రాల్లో కూర్చుని ఉన్న తాతగారు తనను "ఏమిటి మీ పేరు?" అని అడిగారని, తాను తారక్ రామ్ అని బదులిచ్చానని చెప్పారు. తన నాయనమ్మ బసవరామ తారకం పేరుతో కలిసి ఉంటుందని తారక్ రామ్ అని పెట్టారని వివరించారు. అయితే, సీనియర్ ఎన్టీఆర్ వెంటనే తన తండ్రి హరికృష్ణను పిలిచి, "ఈ అబ్బాయి పేరు మార్చాలి, నందమూరి తారక రామారావుగా మార్చండి" అని ఆదేశించారని తెలిపారు. ఆ క్షణం నుంచి తన జీవితంలో కొత్త అధ్యాయం మొదలైందని జూ. ఎన్టీఆర్ పేర్కొన్నారు. పేరు మార్పుతో మొదలైన ఈ అనుబంధం ఒక సంవత్సరం పాటు కొనసాగిందని, తాతగారు తనను బంగారంలా చూసుకున్నారని భావోద్వేగంగా పంచుకున్నారు. ఈ అనుబంధం అపురూపమైనదని, ఆ సమయంలో తాను, తాతగారు మాత్రమే ఉండేవారని, మూడో వ్యక్తికి తావులేదని వివరించారుబ్రహ్మర్షి విశ్వామిత్ర హిందీ వెర్షన్‌లో తాతగారే తనను భరతుడిగా వేషం వేయించి, అరకు తీసుకెళ్లారని తెలిపారు. అదే సినిమాకు ఆయనే దర్శకుడని, డబ్బింగ్ సమయంలో తాతగారే థియేటర్‌లో కూర్చుని తనతో డబ్బింగ్ చెప్పించారని గుర్తుచేసుకున్నారు. ఆ చిత్ర షూటింగ్ సమయంలో తాతగారు నాన్-వెజిటేరియన్ తినేవారు కాదని, సాయంత్రం 5:30 కల్లా భోజనం చేసి 7:00 గంటలకు నిద్రపోయేవారని, అయితే తనకు నాన్-వెజ్ లేకుండా ముద్ద దిగదని తెలిపారు. దీంతో రాత్రి 8:30 గంటలకు ఒక సహాయకుడు నాన్-వెజ్ భోజనం తీసుకొచ్చేవారని, అప్పటి వరకు నిద్రపోయినట్లు నటిస్తూ, భోజనం రాగానే తాతగారు లేచి పక్కన తాను తినేవరకు కూర్చునేవారని జూ. ఎన్టీఆర్ తెలిపారు. ఉదయాన్నే తాతగారికి మసాజ్ చేసిన తర్వాత, తనను కూడా తీసుకెళ్లి మీగడ స్నానం చేయించేవారని చెప్పారు. తర్వాత తన తల్లి వండిన నాన్-వెజ్ వంటకాలు తాతగారికి నచ్చడంతో, నిత్యం తన తల్లి నుంచే క్యారేజీ వెళ్ళేదని, ఆ తర్వాత తన తల్లిని తాతగారు పిలిపించారని వివరించారు. అప్పుడు సీనియర్ ఎన్టీఆర్, తన తల్లితో "ఎంత కాలం దూరం ఉన్నామో పట్టించుకోకండి. నా వంశోద్ధారకుడు నీ కడుపున పుట్టాడు. నా అంతటి వాడిగా అతన్ని తీర్చిదిద్దడంలో నీ వంతు బాధ్యత నువ్వు నిర్వర్తించమ్మ, నా వంతు బాధ్యత నేను నిర్వర్తిస్తాను" అని చెప్పారని గుర్తుచేసుకున్నారు. తాతగారు చనిపోయినప్పుడు ఈ మాటలపై తనకు కోపం వచ్చిందని, అనాథగా వదిలేసి వెళ్ళిపోయారని బాధపడినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు వయసు పెరిగిన తర్వాత ఆయన మాటల అర్థం తెలుస్తోందని, "ఎన్టీఆర్" అనే మూడు అక్షరాలు, తన పోలికలు ఇచ్చి ఆయన తన బాధ్యతను నిర్వర్తించారని, ఇప్పుడు తన వంతు బాధ్యతను తాను నిర్వర్తించుకోవాలని జూ. ఎన్టీఆర్ భావోద్వేగంగా ముగించారు.



# నేరేడు పండ్లు తింటున్నారా..?



వేసవి కాలం ప్రారంభం కాగానే మార్కెట్లో మామిడి పండ్లతో పాటు చిన్న, ముదురు ఊదా రంగులో మెరిసిపోయే నేరేడు పండ్లు కనిపించడం మొదలవుతాయి. తీపి, పులుపు కలగలిసిన వినూత్న రుచితో ఉండే ఈ పండ్లను చాలా మంది కేవలం కాలక్షేపం కోసమో లేదా నాలుక రుచి కోసమో తింటుంటారు. కానీ ఆయుర్వేదంలో నేరేడు పండును ఒక గొప్ప సర్వరోగ నివారిణిగా, ఔషధంగా పరిగణిస్తారని మీకు తెలుసా? మండే ఎండలు, వడదెబ్బల నడుమ.. ఈ చిన్న పండు ఏసీలా శరీరాన్ని లోపలి నుండి చల్లబరచడమే కాకుండా తీవ్రమైన వ్యాధుల నుండి ఇనుప గోడలా కాపాడుతుంది. వేసవిలో నేరేడు పండు తినడం వల్ల శరీరంలో జరిగే ఆ అద్భుతమైన మార్పులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం:మధుమేహ రోగులకు సహజ అమృతం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో నేరేడు పండు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో జాంబోలిన్ అనే ప్రత్యేక మూలకం ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలోని పిండిపదార్థం అంత త్వరగా చక్కెరగా మారకుండా నిరోధిస్తుంది. ఈ పండు మాత్రమే కాదు.. నేరేడు గింజల పొడి కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి మార్కెట్లో విపరీతంగా అమ్ముడవుతోంది.

కడుపు సమస్యలకు శాశ్వత పరిష్కారం

వేసవి కాలంలో మన జీర్ణశక్తి చాలా బలహీనపడుతుంది. దీనివల్ల గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు రావడం సర్వసాధారణం. నేరేడు పండులో ఫైబర్, రాగి పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను పటిష్టం చేసి, కడుపు నొప్పి, విరేచనాల సమస్య నుండి తక్షణ ఉపశమనాన్ని ఇస్తాయి.ఎండలోనూ ముఖానికి సహజమైన కాంతి

నేరేడు పండులో విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి వేసవిలో సూర్యుని నుండి వెలువడే హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండు సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు, మరకలు మాయమై చర్మం కాంతివంతంగా మారుతుంది.

గుండెపోటు, రక్తపోటు ప్రమాదాలకు బ్రేక్

ఈ చిన్న పండులో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది హై బీపీని అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. నేరేడు పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తద్వారా గుండెపోటు, పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

నీరసం మాయం.. రక్తం పెంపు

ఎండల తీవ్రత కారణంగా వేసవిలో మనం చాలా త్వరగా అలసిపోతుంటాం, నీరసం ఆవహిస్తుంది. నేరేడు పండులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలనువేగంగా పెంచుతుంది. ఇది రక్తహీనతసమస్యను దూరం చేస్తుంది. దీనితో పాటు ఇందులోని విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూస్తుంది.

ప్రకృతి వేసవి తాపం నుండి మనల్ని రక్షించడానికి ఇచ్చిన అద్భుతమైన కానుక నేరేడు పండు. కేవలం రుచి కోసమే కాకుండా పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సమ్మర్‌లో నేరేడు పండ్లను మీ డైట్‌లో భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

# ఇవి ఎండాకాలంలో దేవుడిచ్చిన వరం..



వేసవి కాలం ప్రారంభం కాగానే అందరికీ గుర్తుకు వచ్చేది తాటి ముంజలు. ప్రకృతి ప్రసాదించిన ఈ పండు వేసవి తాపాన్ని తీర్చడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని వైద్యులు చెబుతారు. నిజానికి, తాటి ముంజలను వైద్యులు దేవుడిచ్చిన వరంగా అభివర్ణిస్తారు.పోషక విలువలు, శారీరక ఉపశమనం: తాటి ముంజల్లో బీ విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తాటి ముంజలు అధిక నీటి కంటెంట్‌ను కలిగి ఉండటం వల్ల, శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడతాయి. శరీరానికి అవసరమైన ద్రవాలను అందించి, వేసవి తాపం నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి.

ఔషధ గుణాలు, చర్మ సంరక్షణ:

తాటి ముంజల గుజ్జుకు ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. కాలిన గాయాలకు, మచ్చలకు పాలపొడితో కలిపి పూతగా వాడటం వల్ల అవి తగ్గుతాయి. అలాగే, ఇది మొహానికి సహజమైన కాంతిని అందించడానికి కూడా తోడ్పడుతుంది.క్యాన్సర్ నివారణ, జీర్ణవ్యవస్థ ఆరోగ్యం:

తాటి ముంజల్లో ఫైటోకెమికల్స్, ఆంథోనిన్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రొమ్ము క్యాన్సర్లతో పాటు ఇతర కణితులు రాకుండా నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణకోశ సమస్యలతో బాధపడేవారికి కూడా తాటి ముంజలు ఉపశమనం కలిగిస్తాయి. ఇన్‌డైజేషన్ వంటి సమస్యలను తగ్గించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

ప్రత్యేక ఆరోగ్య ప్రయోజనాలు:

లేత తాటి ముంజలు వికారం తగ్గించడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా, గర్భిణులలో గర్భధారణ ప్రారంభ దశలో వచ్చే వాంతులు, వికారాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. చికెన్‌పాక్స్ వచ్చినప్పుడు లేదా వేసవిలో వచ్చే చెమటకాయలు (ప్రిక్లీ హీట్) వంటి చర్మ సమస్యలకు కూడా తాటి ముంజలు సాంప్రదాయకంగా వాడబడుతున్నాయి. ఇవి చర్మాన్ని చల్లగా ఉంచి ఉపశమనాన్ని అందిస్తాయి.

బరువు తగ్గడంలో పాత్ర:

బరువు తగ్గాలనుకునే వారికి తాటి ముంజలు ఒక అద్భుతమైన ఆహారం. వీటిలో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల, తక్కువ కేలరీలతో కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇది ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేసి, అనవసరమైన ఆహారం తీసుకోవడాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

సాంస్కృతిక, ఆర్థిక ప్రాముఖ్యత:

తాటి ముంజలు గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలంలో ముఖ్యమైన ఆహార వనరు. పొలాల గట్లపై ఉండే తాటి చెట్ల నుంచి వీటిని సేకరించి అక్కడికక్కడే ఆరగించడం ప్రజల సంప్రదాయం. నగరాలు, పట్టణాల్లో కూడా వీటి వ్యాపారం విస్తృతంగా సాగుతోంది. పెద్దలకు తాటి ముంజలు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తాయి. ఒకప్పుడు ఇవి ఆకలిని తీర్చడానికి, జీవనోపాధిని కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడేవి. రెండు నెలల తర్వాత ఇవే పండ్లుగా మారి, తాటికాయలుగా, టెంకలుగా మారి, రకరకాలుగా ఉపయోగపడేవి. డాక్టర్లు కూడా వేసవి వడగాడ్పుల నుంచి రక్షణ పొందడానికి తాటి ముంజలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. చిన్నలకు, పెద్దలకు అన్ని విధాలుగా ఆరోగ్యకరమైన, చలవ చేసే ఆహారం తాటి ముంజలు.

# బుడ్డోడి కోసం ఏకంగా 3 బ్రహ్మాస్త్రాలు సిద్ధం చేశాం..

ఐపీఎల్ 2026 సీజన్ లో నేడు జరగబోయే అత్యంత ఉత్కంఠభరితమైన ఎలిమినేటర్ పోరుకు సర్వం సిద్ధమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య న్యూ చండీగఢ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ చావో రేవో సమరంలో రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని అడ్డుకునేందుకు తాము మూడు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసినట్లు హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్పష్టం చేశాడు.ఆ ఒక్క ఆటగాడి కోసం ప్రత్యేక కసరత్తులు..




సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్ లో ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ పై ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి మంచి ఊపులో ఉంది. అయితే, ప్లేఆఫ్స్ మ్యాచ్ అనేది పూర్తిగా భిన్నమైనదని, ఇక్కడ పాత రికార్డులకు విలువ ఉండదని ప్యాట్ కమిన్స్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా రాజస్థాన్ జట్టులోని 15 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ఒంటిచేత్తో మ్యాచ్ ను మలుపు తిప్పగలడని కమిన్స్ కొనియాడాడు.గత మ్యాచ్ లో వైభవ్ హైదరాబాద్ బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ ఒక అద్భుతమైన శతకాన్ని నమోదు చేశాడు. ఆ చేదు జ్ఞాపకాలను దృష్టిలో ఉంచుకునే ఈ సారి అతని కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నట్లు కమిన్స్ తెలిపాడు. కేవలం ఒక్క వ్యూహంతోనే మైదానంలోకి దిగితే వైభవ్ లాంటి విధ్వంసకర ఆటగాడిని ఆపడం సాధ్యం కాదని, అందుకే తాము ప్లాన్-ఎ తో పాటు ప్లాన్-బి, ప్లాన్-సి లను కూడా సిద్ధం చేసుకున్నట్లు ఒక ప్రత్యేక ముఖాముఖిలో వెల్లడించాడు.

పాత విజయాలు ఇస్తాయి.. కానీ ప్రతి మ్యాచ్ కొత్తదే! లీగ్ దశలో రాజస్థాన్‌పై సాధించిన రెండు విజయాలు తమ జట్టుకు మానసికంగా ఎంతో మేలు చేస్తాయని కెప్టెన్ అంగీకరించాడు.


Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 181 గురువారం 28- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

# ఆర్టీసీ ఈడీ జీవరత్నంకు ఘన సత్కారం






**– ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో ఉచిత మజ్జిగ పంపిణీ** ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 27(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోను సందర్శించిన విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జీవరత్నం ను నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ ఎం యు ఏ ) కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆర్టీసీ కార్మికుల కో–ఆపరేటివ్ సొసైటీ (సీసీఎస్) బోర్డుకు వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్ ఎం యు ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఈడీ జీవరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉద్యోగులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వేణు, ఎస్టీఐ బి.కోటియా నాయక్, డీసీ టీకే ఆంజనేయులు, ఆయిల్ డీసీ బీకే రావు, హెడ్ గార్డ్ ప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జ్యోతిబాబు, డ్రైవర్లు, కండక్టర్లు, మహిళా సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ కు స్ట్రక్చర్లు అందజేత

## బక్రీద్ పండగ నాడు ఆదర్శంగా నిలిచిన యువకుడు




**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 27(క్రైం కౌంటర్ డెస్క్):** బక్రీద్ పండుగ సందర్భంగా తన తాత జ్ఞాపకార్థం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి 3 స్ట్రక్చర్లను అందజేశారు ఇబ్రహీంపట్నం కు చెందిన స్నాప్లిక ఈవెంట్స్ అధినేత షేక్ సుభాని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తన స్నేహితుడి అత్యవసర చికిత్స సమయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అలాంటి ఇబ్బందులు మరెవరికి రాకుండా తన వంతు సహాయంగా స్ట్రక్చర్లు అందజేసినట్టు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఆర్భాటాలకు వెళ్లకుండా పదిమందికి ఉపయోగపడేలా స్ట్రక్చర్లు అందజేసిన సుభాని ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ పద్మావతి, అడ్మినిస్ట్రేటర్ అప్పారావు, మంగాదేవి, ప్రముఖ న్యాయవాది నాగ పవన్ కుమార్, సాధనల కిరణ్ కుమార్, చందు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతో మానసిక ఆరోగ్యానికి కొత్త దారి

## ఇబ్రహీంపట్నంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు, జీవనోపాధి సామగ్రి పంపిణీ




**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 27(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):**ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో నైపుణ్య శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి, జీవనోపాధి సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జి . లక్ష్మీషా ఐఏఎస్ మాట్లాడుతూ, ఆకాంక్షిత మండలాల్లో కమ్యూనిటీ మెంటల్ హెల్త్ కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. మానసిక సమస్యల నివారణలో మందులతో పాటు నైపుణ్య శిక్షణలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గుంటుపల్లిలో ఏర్పాటు చేసిన రైస్ సెంటర్ ద్వారా అందిస్తున్న శిక్షణలు మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలను తొలగించడంలో దోహదపడతాయని అన్నారు. అనంతరం బేసిక్ టైలరింగ్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే రూ. 2. 40 లక్షల విలువైన తోపుడు బండ్లు, టీ స్టాల్ సామగ్రి, టైలరింగ్ మెటీరియల్, కూరగాయలు మరియు పండ్ల వ్యాపార సామగ్రిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.


ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, ఎంపీడీవో డి.శకుంతల, ఎంఆర్వో వై.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రామారావు, వాసవ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు

# రుణ గ్రహీత చెల్లించకుంటే పూచీదారుపై నేరుగా చర్యలు తీసుకోవచ్చు




**క్రైం కౌంటర్ న్యూస్ మే 27:** తీసుకున్న వ్యక్తి రుణాన్ని చెల్లించకుంటే ష్యూరిటీ ఇచ్చిన వ్యక్తిపై నేరుగా చర్యలు తీసుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. రుణం తీసుకున్న వ్యక్తిపైనే మొదట చర్యలు తీసుకోవాలన్న నిబంధన ఏదీ చిట్‌ఫండ్ చట్టంలో లేదని తెలిపింది. ప్రస్తుత కేసులో ష్యూరిటీ ఇచ్చిన కె.వెంకట రామారావు జీతాన్ని జప్తు చేస్తూ గుంటూరు కోర్టు జారీచేసిన ఉత్తర్వులను సమర్థించింది. ఆయన దాఖలు చేసిన సివిల్ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఇటీవల తీర్పు ఇచ్చారు. గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన కంబాల వెంకట రామారావు... కపిల్ చిట్ కోస్టా ప్రైవేట్ లిమిటెడ్‌లో సభ్యుడిగా ఉన్న ఓ వ్యక్తికి ష్యూరిటీ ఉన్నారు. సదరు వ్యక్తి చిట్టీ బాకీ పడటంతో డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ రికవరీ సర్టిఫికెట్ జారీ చేశారు. దాని ఆధారంగా గుంటూరు జూనియర్ సివిల్ కోర్టు వెంకట రామారావు జీతాన్ని జప్తు చేస్తూ 2025 అక్టోబరులో వారెంట్ జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ రామారావు హైకోర్టులో సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... రుణం తీసుకున్న వ్యక్తికి చెల్లింపు సామర్థ్యం ఉండి, అతను అందుబాటులో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయత్నం చేయకుండా చిట్ కంపెనీ నేరుగా పూచీదారుపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. చిట్‌ఫండ్ చట్టంలోని సెక్షన్ 71, ఏపీ చిట్‌ఫండ్ రూల్స్‌లోని రూల్ 55 ప్రకారం రికవరీ సర్టిఫికెట్ రిజిస్ట్రార్ మాత్రమే జారీ చేయగలరన్నారు. ఆ అధికారం డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌కు లేదన్నారు. రికవరీ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరారు. పిటిషనర్ జీతాన్ని జప్తు చేయడానికి అనుమతిస్తూ కోర్టు ఇచ్చిన వారెంట్ పూచీదారులకు నష్టం చేస్తుందన్నారు. సివిల్ రివిజన్ పిటిషన్‌ను అనుమతించాలని కోరారు. చిట్‌ఫండ్ కంపెనీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... రుణం తీసుకున్న వ్యక్తితో సమానంగా ష్యూరిటీ ఇచ్చిన వారికి బాధ్యత ఉంటుందన్నారు. రుణగ్రహీత అప్పు తీర్చనంత వరకు ష్యూరిటీ ఇచ్చిన వ్యక్తి తన బాధ్యత నుంచి తప్పించుకోలేరన్నారు. చిట్ ఫండ్ చట్టంలోని రిజిస్ట్రార్ నిర్వచనం కింద డిప్యూటీ రిజిస్ట్రార్ కూడా ఉన్నారని, ఈ నేపథ్యంలో రికవరీ సర్టిఫికెట్ జారీచేసే అధికారం ఆయనకు ఉంటుందన్నారు. రికవరీ సర్టిఫికెట్ సివిల్ కోర్టు డిక్రీతో సమానమన్నారు. పూచీదారుగా ఉన్న పిటిషనర్ జీతాన్ని జప్తు చేస్తూ గుంటూరు కోర్టు ఇచ్చిన వారెంట్ సరైనదేనన్నారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి... రామారావు దాఖలు చేసిన సివిల్ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేశారు.

# అమెరికా నిపుణుల సేవల ఉపసంహరణకు కేంద్ర జలసంఘం నిర్ణయం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 27:** పోలవరం ప్రాజెక్టు తొలిదశను వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేసి ప్రధాని మోదీతో ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం సమాయత్తమవుతున్న తరుణంలో.. ప్రధాన డ్యాం పనులపై సమీక్షించేందుకు విదేశీ నిపుణులు మరోసారి వస్తున్నారు. కెనడాకు చెందిన సీన్ హించ్‌బెర్గర్, రిచర్డ్ డొనెల్లీ మంగళవారం ఢిల్లీ చేరుకున్నారు. బుధవారం ఉదయం పది గంటలకు రాజమహేంద్రవరంలో దిగి.. పోలవరం ప్రాజెక్టు వద్దకు వెళ్తారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), వాప్కోస్, సీఎస్ఎంఆర్ఎస్, నిర్మాణ సంస్థ, రాష్ట్ర జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రధాన ప్రాజెక్టు ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణ పనులను తనిఖీ చేస్తారు. మర్నాడు ఈసీఆర్ఎఫ్ డ్యాం డిజైన్లపై సమగ్రంగా సమీక్ష జరిపి ఈ డ్యాంతో పాటు ఇతర పనులకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. ఈసీఆర్ఎఫ్ డ్యాం కూడా పూర్తికానుండడంతో కెనడా నిపుణుల బృందానికి ఇదే ఆఖరి సమీక్ష కావచ్చని తెలుస్తోంది. ఇంకోవైపు.. డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తికావడం.. దానిపై ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈపీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణం శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో కెనడా నిపుణుల సేవలు మాత్రం వాడుకుంటూ.. అమెరికా నిపుణులు డేవిడ్ బి.పాల్, జియాన్ ఫ్రాంకో డి సిక్కోల సేవలను ఉపసంహరించుకోవాలని కేంద్ర జలసంఘం నిర్ణయించింది. వాస్తవానికి టీడీపీ హయాంలో 2018నాటికే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయింది. దానిపై వెంటనే ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధమైనా..

కేంద్ర జలసంఘం నుంచి డిజైన్లకు ఆమోదం రాలేదు. ఈలోపు 2019 ఎన్నికల్లో వైసీపీ గెలిచి జగన్ సీఎం అయ్యారు. ఆయన ప్రాజెక్టు పనులను ఆపేశారు. 2020లో గోదావరికి భారీ వరద రావడం.. 14 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో డయాఫ్రం వాల్ మీదుగా ప్రవహించడంతో అది దెబ్బతింది. జల సంఘం పై విదేశీ నిపుణులతో అధ్యయనం చేయించగా డయాఫ్రం వాల్‌ను కొత్తగా నిర్మించాల్సిందేనని వారు తేల్చిచెప్పారు. 2024లో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంతో పోలవరం పనులు ఊపందుకున్నాయి. గతంలో డయాఫ్రం వాల్ నిర్మించిన జర్మనీకి చెందిన బావర్ సంస్థకే కేంద్రం బాధ్యతలు అప్పగించింది. ఆ సంస్థ కొత్త వాల్ పనులను 2026 ఏప్రిల్ రెండో తేదీకల్లా పూర్తి చేసింది. దరిమిలా డయాఫ్రం వాల్ నిర్మాణంలో అనుభవం కలిగిన డేవిడ్ బి.పాల్, గిమాన్ ఫ్రాన్స్‌కో డికాకో సేవలను ఇక ఉపసంహరించుకుని.. ఈసీఆర్ఎఫ్, ఇతరత్రా పనుల్లో నైపుణ్యం ఉన్న హించ్‌బెర్గర్, రిచర్డ్ డొనెల్లీల సేవలను కొనసాగించాలని జలసంఘం నిర్ణయించింది. దీంతో బుధ, గురువారాల్లో వీరి పర్యటన చివరిది కావచ్చని రాష్ట్ర జలవనరుల శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

# కడపలో ప్రమాదం..




క్రైం కౌంటర్ న్యూస్ మే 27: కడప జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ ట్యాంకర్ బోల్తాపడింది. ఈ ప్రమాదం కారణంగా రాయచోటి -- కడప ప్రధాన రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గువ్వల చెరువు ఘాట్‌లోని ఐదో మలుపు వద్ద ఎల్‌పీజీ గ్యాస్ ట్యాంకర్ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. దీంతో రాయచోటి -- కడప మార్గంలో వాహనాల రాకపోకలను పోలీసులు పూర్తిగా నిలిపివేశారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై ట్రాఫిక్‌ను మళ్లించారు. రాయచోటి నుంచి వెళ్లే వాహనాలను చక్రాయపేట మార్గం మీదుగా దారి మళ్లిస్తున్నారు. ఘటనాస్థలిలో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.బోల్తాపడిన గ్యాస్ ట్యాంకర్‌ను తొలగించేందుకు ఉదయం నుంచే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మూడు భారీ క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను పైకి లేపే ప్రయత్నాలు చేశారు. అయితే ఈ ప్రక్రియలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. ట్యాంకర్‌ను పైకి లేపే సమయంలో మూడు క్రేన్లు కూడా ఒక్కసారిగా నేలకొరిగాయి. దీంతో సహాయక సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు. ఇదిలా ఉండగా, ట్యాంకర్ నుంచి ఎల్‌పీజీ గ్యాస్ లీక్ అవుతుండటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్యాస్ లీకేజీ కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఎలాంటి అగ్నిప్రమాదం జరగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఘటనాస్థలికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బలగాలు చేరుకుని పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. ఈ ఘటనతో రాయచోటి -- కడప రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించాలని అధికారులు సూచిస్తున్నారు. గ్యాస్ లీకేజీ పూర్తిగా నియంత్రణలోకి వచ్చిన తర్వాతే ట్యాంకర్ తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో.





క్రైం కౌంటర్ న్యూస్ మే 27: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన శ్రీవైష్ణవీ డెయిరీతో కుమ్మక్కైన ఏడుగురు కార్మిక శాఖ అధికారులపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. సిట్ నివేదిక, ఆధారాలను అనుసరించి కార్మిక శాఖ ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్ శాఖ నిబంధనలు, ఏపీ పౌరసేవల ప్రవర్తనా నియమాలు-1964, ఏపీసీఎస్ రూల్స్ 1991 అనుసరించి అభియోగాలు నమోదు చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు అధికారులు తమపై వచ్చిన ఆరోపణలపై పది రోజుల్లోగా లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శేషగిరిబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడిన శ్రీవైష్ణవీ డెయిరీకి టీటీడీ అధికారులతోపాటు ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అధికారులు సహకరించినట్టు వెల్లడయ్యింది. తనిఖీల సమయంలో లోపాలను గుర్తించకుండా ఈ అధికారులు డెయిరీకి సహకరించినట్లు తేలింది. పైగా డెయిరీ లైసెన్స్ రెన్యువల్ సమయంలో తనిఖీలు చేయకుండా కొనసాగింపు ఇచ్చే విషయంలో పూర్తిగా సహకరించారు. ఇందుకు డెయిరీ నుంచి భారీగా లంచాలు తీసుకున్నట్లు గుర్తించారు. దీంతో డెయిరీకి సహకరించిన ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలకు సిద్ధమైంది. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టర?సగా పని చేసి రిటైర్ అయిన కర్రి పరమేశ్వరరావు, విజయవాడ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.సత్యనారాయణ, ప్రస్తుతం ఏలూరులో బాయిలర్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఎంవీఎల్ నరసింహరాజు, నెల్లూరులో బాయిలర్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న టి.సుష్మా, తిరుపతిలో బాయిలర్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న పి.రాంబాబు, చిత్తూరు, నెల్లూరులో బాయిలర్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఎన్.శివశంకరరెడ్డి, నెల్లూరులోని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయంలో సూపర్‌వైజర్‌గా పనిచేసి రిటైర్ అయిన బి.రమేశ్‌బాబుపై ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. ఈ అభియోగాలకు సంబంధించి పది రోజుల్లోగా లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉద్యోగులపై ఉమ్మడి విచారణ చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అత్యాధునిక టెక్నాలజీతో నిరంతర పర్యవేక్షణ

క్రైం కౌంటర్ న్యూస్ మే 27: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రపంచ శ్రేణి ఇంజనీరింగ్ అద్భుతానికి అడుగడుగునా అత్యాధునిక సాంతికేతకతను జోడించిన వైనం ఆసక్తికరం. ప్రత్యేకించి స్పిల్ వే భద్రతకు తీసుకున్న చర్యలు, అనుక్షణం పరిస్థితిని కంట్రోల్ రూమ్‌లోని డ్యాష్ బోర్డు నుంచి... ప్రత్యేక సమయాల్లో నిర్దేశిత అధికార నిపుణుల మొబైల్ నుంచి కూడా పర్యవేక్షించే అవకాశం ఉండడం విశేషం. ఈ పర్యవేక్షణ కేవలం లెక్కలకు మాత్రమే పరిమితం కాలేదు. అదుబాటులోకి వచ్చిన ప్రతి అంకెనూ విశ్లేషించి, డ్యామ్ పరిస్థితిని కళ్లకు కట్టే కృత్రిమ మేధతో అనుసంధానమైన పర్యవేక్షణ పోలవరం సొంతం. పైకి కనిపించే 47 గేట్లు, కనిపించని నాలుగు రివర్స్ స్లూయిజ్ గేట్లు.. వాటికి మరింత లోతులో రెండు చివర్లనూ అనుసంధానిస్తూ గ్యాలరీ (వాక్ వే)ని నిర్మించారు. ఆ గ్యాలరీ ఆసాంతం నడవడానికి మనకు కనిష్ఠంగా గంటకుపైగా సమయం పడుతుంది. అక్కడే అనేక సెన్సార్లు.. పీజో మీటర్, ఫౌండేషన్ పీజో మీటర్, అప్ లిఫ్ట్ ప్రెషర్ మీటర్, జాయింట్ మీటరు, టెంపరేచర్, ఫోర్ ప్రెజర్, టిల్ట్ మీటర్, స్ట్రెస్ మీటర్ వంటివి సుమారుగా 10 రకాల సెన్సార్లు అమర్చారు. ఇవి నిత్యం డ్యామ్ పరిస్థితిని తెలియచేస్తాయి. భూగర్భంలో కొన్ని వందల మీటర్ల లోతు నుంచి వేసిన కాంక్రీట్ పునాదుల ఉష్ణోగ్రతల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు పసిగట్టే సెన్సార్లు అమర్చారు. ఇవి దీర్ఘకాలంలో కట్టడం స్థితిగతులను అంచనా వేస్తాయి.ఏ కాంక్రీట్ గోడ అయినా ఎంతో కొంత సీపేజ్ తప్పదు. అయితే చెమ్మ ఊట పెరుగుతుందని సెన్సర్ల ద్వారా గమనించిన వెంటనే సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు రంగంలోకి దిగి దానిని అరికట్టడానికి చర్యలు



తీసుకుంటారు. నీటి ఉధృతి పెరుగుతున్నప్పుడు స్పిల్ వే కట్టడంపై ఒత్తిడిని తట్టుకొని నిలబడే క్రమంలో కంటికి కనిపించని స్థాయిలో స్పిల్ వే 'టిల్ట్'(ఒరుగుతుంది) అవుతుంది. నది ఉధృతి పెరుగుతున్న క్రమంలో ఈ టిల్టింగ్ ఏ స్థాయిలో ఉంది? అన్న విషయాన్ని ఎప్పటికప్పుడు రికార్డు చేసి కంట్రోల్ రూమ్ లోని డ్యాష్ బోర్డుకు చేరవేసే సెన్సార్లు కీలకం కానున్నాయి. ప్రవాహ ఉధృతిని అంచనా వేయండంలో కూడా సెన్సార్లు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయి. క్లుప్తంగా చెప్పాలంటే స్పిల్ వే రక్షణకు అత్యాధునిక సెన్సార్లు అమర్చారు. ఇలాంటి సెన్సార్లే రిజర్వాయర్ ప్రధాన ఆనకట నిర్మాణం ప్రతి పొరలోనూ నిక్షిప్తం చేసుకుంటూ వస్తున్నారు.

# ఏటేటా పెరిగిపోతున్న వడగాడ్పుల తీవ్రత, వ్యవధి ,వేడిగాలులకు హాట్‌స్పాట్‌లుగా తెలుగు రాష్ట్రాలు




క్రైం కౌంటర్ న్యూస్ మే 27: దేశంలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఎండ తీవ్రత మొదలైంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల కొత్త రికార్డులు నమోదయ్యాయి. మేలో రెండు వారాలపాటు మోస్తరుగా ఉన్న ఎండలు ఆ తర్వాత తీవ్రరూపం దాల్చాయి. తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. ఒకప్పుడు ఉత్తర, మధ్య భారతంలో నెలకొనే తీవ్ర వడగాడ్పులు, వేడి రాత్రులను ఇప్పుడు కోస్తాంధ్రలోనూ ప్రజలు చవిచూస్తున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా దేశంలో వడగాడ్పుల తీవ్రత, ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఇటువంటి ప్రాంతాల్లో కోస్తాంధ్ర ఒకటిగా గుర్తించారు. దేశంలో 1981 నుంచి 2020 వరకు ఉష్ణోగ్రతలు సగటు కంటే ఒక డిగ్రీ పెరిగినట్టు తేల్చారు. వాతావరణ మార్పులు, పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో వడగాడ్పుల తీవ్రత మరింత పెరగవచ్చని వెల్లడైంది. పుణెలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రోఫికల్ మేనేజ్‌మెంట్ (ఐఐటీఎం), హైదరాబాద్‌లోని ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఘజియాబాద్‌లోని అకాడమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్(ఏఎస్ఆర్) శాస్త్రవేత్తలు నిర్వహించిన ఈ అధ్యయన నివేదికను 'నేచర్' సంస్థ సైంటిఫిక్ రిపోర్ట్సు జర్నల్‌లో ప్రచురించింది. ఆ నివేదిక మేరకు పసిఫిక్ వేడెక్కడంతో ఏర్పడే ఎల్‌నినో పరిస్థితులు భారత్‌పై ప్రభావం చూపుతున్నాయి. దేశంలో 1981 నుంచి 2000 వరకు, మళ్లీ 2001 నుంచి 2020 వరకు వడగాడ్పుల రోజుల సంఖ్య 1.5 రెట్లు పెరిగింది. 2001-2020 మధ్య కోస్తాంధ్రలో వడగాడ్పుల తీవ్రత, వ్యవధి గణనీయంగా పెరిగాయి. కోస్తాంధ్రలోని కొన్ని ప్రాంతాల్లో ఏటా 8-10 రోజులపాటు వడగాడ్పులు వీస్తున్నాయి. గతంలో వాయవ్య భారతంతో పోల్చితే ముప్పు తక్కువగా ఉన్న ఏపీ, తెలంగాణ, ఇతర దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రాంతాలు ఇప్పుడు వడగాడ్పుల హాట్‌స్పాట్‌లుగా మారుతున్నాయని అధ్యయనంలో వెల్లడైంది. 2000 తర్వాత.. ముఖ్యంగా తీర ప్రాంత ఏపీ సహా దక్షిణ భారతంలో వడగాడ్పులు తీవ్రంగా పెరిగాయి. ఉపగ్రహ డేటాను ఉపయోగించి వేడిగాలుల హాట్‌స్పాట్‌లు దక్షిణాది రాష్ట్రాల్లో చాలా ప్రాంతాలకు విస్తరిస్తున్నాయని గుర్తించారు. దీర్ఘకాలిక హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ఒకటిగా తీర ప్రాంత ఏపీని గుర్తించారు. దేశంలో హాట్‌స్పాట్ ప్రాంతం 11.9 లక్షల చదరపు కిలోమీటర్ల నుంచి 18.1 లక్షల చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. 1981-2020 మధ్య దేశంలో గరిష్ఠ ఉష్ణోగ్రత దశాబ్దానికి సుమారు 0.26 డిగ్రీలు చొప్పున 1.04 డిగ్రీలు పెరిగింది. వేగవంతమైన పట్టణీకరణ, చెట్ల నరికివేత, పెరుగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలు.. అనేక ప్రాంతాల్లో వేడిని మరింత తీవ్రతరం చేస్తున్నాయని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు. 2050 నాటికి దేశంలో వేడిగాలుల తీవ్రత 2-3 రెట్లు పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. వేడి తీవ్రతను తగ్గించడానికి మెరుగైన పట్టణ ప్రణాళిక, పచ్చదనం పెంపు వంటివి చేపట్టాలని పేర్కొన్నారు.

# తక్కువ వ్యయంతోనే నాణ్యమైన వైద్యసేవలు

క్రైం కౌంటర్ న్యూస్ మే 27: వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం ద్వారా తక్కువ వ్యయంతోనే నాణ్యమైన వైద్యసేవలు అందించే వీలుంటుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వ్యాధులు, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో మయూరి టెక్ పార్క్‌లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో మంగళవారం నిర్వహించిన ఏఐ సేవల సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా 'మెడ్‌టెక్ చాలెంజ్' విధానంలో వైద్యసేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉపయోగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మార్గదర్శక రాష్ట్రం (లైట్ హౌస్ స్టేట్)గా నిలిచిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఏఐ ఆధారిత రోగ నిర్ధారణ సేవలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. దీంతో వ్యాధి నిర్ధారణలో కచ్చితమైన ఫలితాలు వస్తాయని, సమయం కూడా ఆదా కావడం వల్ల రోగులకు వీలైనంత త్వరగా నాణ్యమైన వైద్యం అందించవచ్చని తెలిపారు. దీనివల్ల రోగులపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందన్నారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన వైద్యం అందించేందుకు వీలుగా స్టార్టప్‌లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

8 సంస్థలకు ప్రోత్సాహకాలు..

మెడ్‌టెక్ చాలెంజ్ ద్వారా దేశవ్యాప్తంగా అత్యుత్తమ ఆవిష్కరణలు చేసిన 18 స్టార్టప్‌లను ఎంపిక చేసి... వారు తయారు చేసిన పరికరాల ద్వారా రాష్ట్రంలోని 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సాంకేతికతను పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణలో అత్యుత్తమ




పనితీరు కనబర్చిన 8 సంస్థలను ఎంపిక చేసి నగదు ప్రోత్సాహాలు, ప్రశంసా ప్రతాలు అందిస్తున్నట్టు వెల్లడించారు.ఆరోగ్య రంగంలో ఏఐని వినియోగించడంలో ఏపీ ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలకు ఆదర్శనంగా నిలిచిందని నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్ వాస్క వెల్లడించారు. వైద్య సేవల్లో దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత ఆవిష్కరణలను వైద్య సేవల్లో ఉపయోగించిన ఏపీ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన కృషి ఇన్నోవేటర్లకు మార్గదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు



# ఈసారి బీజేపీ తరఫున ఝార్ఖండ్ నుంచి బరిలోకి?

క్రైం కౌంటర్ న్యూస్ మే 27: ఏపీలో తన పదవీకాలం ముగియడంతో ఇప్పటి వరకూ రాజ్యసభలో వైసీపీ ఎంపీగా ఉన్న రిలయన్స్ ప్రతినిధి పరిమళ నత్వానీ మళ్లీ ఝార్ఖండ్ నుంచి రాజ్యసభకు రానున్నట్లు తెలిసింది. గతంలో రెండు సార్లు ఝార్ఖండ్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన నత్వానీ ఈసారి బీజేపీ తరఫున పోటీ చేయనున్నట్లు సమాచారం. ఝార్ఖండ్‌లో ఖాళీ ఏర్పడిన రెండు సీట్లలో ఒక దానికి జేఎంఎం అధినేత కుటుంబం నుంచి మహిళా సభ్యురాలు పోటీ చేసే అవకాశాలున్నాయి. రెండోసీటును కాంగ్రెస్ ఆశిస్తున్నప్పటికీ ఆ పార్టీకి 16 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. రాజ్యసభ సీటుకు ఈ రాష్ట్రంలో 24 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాగా, కర్ణాటకలో కాంగ్రెస్‌కు దక్కే మూడు రాజ్యసభ సీట్లకు గాను పలుపురి పేర్లు వినిపిస్తున్నాయి. ఆ రాష్ట్రం నుంచి బీకే హరిప్రసాద్, రాజీవ్ గౌడ పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా, ఢిల్లీ నుంచి కాంగ్రెస్ అధికార ప్రతినిధులు పవన్ ఖేడా, సుప్రియా శ్రీనటే, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. షర్మిలకు రాజ్యసభ సీటు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు.

# కాపు నేతలకు పవన్ సూటిప్రశ్న



**క్రైం కౌంటర్ న్యూస్ మే 27:** నన్ను విమర్శించే కాపు నాయకులందరికీ.. 12 ఏళ్ల తర్వాత మౌనం వీడి చెబుతున్నాను. నేను వచ్చింది ఒక కులం కోసం కాదు' అని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు ఒకరు నాశనం కావాలని కోరుకునే వ్యక్తి కాదని చెప్పారు. రెండోరోజు రాజమహేంద్రవరంలో పర్యటన అనంతరం మంగళవారం సాయంత్రం పవన్ కల్యాణ్ జనసేన సాధకుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. 'నన్ను కులపరంగా తిట్టింది చాలు. మాట్లాడితే వంగవీటి రంగా గారిని మధ్యలోకి తీసుకొస్తారు.ఆయన సతీమణి కమ్మ సామాజికవర్గం. వారి బిడ్డలిద్దరూ ఈ రెండు కులాలకు చెందినవారు. మీ చూపు తీరు చాలా దారుణంగా ఉంది. కుల ప్రస్తావనతో నేనెప్పుడూ రాలేదు. చిన్నప్పుడు నేను స్కూలుకు వెళ్లినప్పుడు నా సహ విద్యార్థి తల్లి మీది ఏ కులమని అడిగితే.. ఇంటికొచ్చి నా తల్లిని అడిగాను. నా తల్లి నన్ను తిట్టింది. అందుకే నాకు కులం ముఖ్యం కాదు. చాలామంది ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. నా పక్కనున్న నాదెండ్ల మనోహర్‌ను కమ్మ అంటారు. మరొకరిని మరో కులం అంటారు. ఎందు కు..? ఆ కులాన్ని దాటి వెళ్లలేరా? ఓట్లు ఉంటే ఉంటాయి.. పోతే పోతాయి. కానీ ఇలాంటి పనికిమాలిన విశ్లేషణలు, విమర్శలు చేస్తే.. మీ నోళ్లు మూతపడే వరకూ అందరి చేతా మాట్లాడిస్తాను. జగన్ కులంలో గానీ, ఇతర కులాల్లో గానీ.. ఓడిపోతే కులం మార్చుకుంటానని ఎవరైనా అన్నారా? అసలు లోపల మీరు ఆలోచిస్తున్నారా? 2014 తర్వాత కులా ల ఐక్యత అనే సామాజికతను అర్థం చేసుకున్న వ్యక్తి నాదెం డ్ల మనోహర్. నా భావాలు నచ్చి మీతో ప్రయాణం చేస్తానని వచ్చారు' అని స్పష్టంచేశారు. ఇంకా ఏమన్నారంటే..

ప్రధానితో అదే మాట్లాడతా..

మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలని నేను ప్రధాని వద్దకు పోతే.. నా వేలి ఉంగరం కూడా నాతోపాటు రాదు. దేశ భవిష్యత్ గురించే నా ఆలోచన.. ప్రధానితో అదే మాట్లాడతా. అంతేతప్ప.. మోదీగారూ! మా రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయండి సార్.. అమిత్‌షా గారూ చర్యలు తీసుకోండి సార్ అని అడుగుతానా? హాస్యాస్పదంగా లేదూ! సనాతన ధర్మం అంటే ఏదో మూర్ఖత్వం అన్నట్లుగా కొంతమంది అంటున్నారు. 33 వేల మంది అమ్మాయిలు అదృశ్యమయ్యారంటే నన్ను విమర్శించారు. అదే కేంద్ర హోం శాఖ నిర్ధారించింది కదా! దేశం కోసం పోరాడతాం. ఎవడి వ్యక్తిగత జీవితమో మాకెందుకు? మేం నలిగి నలిగి ఇక్కడిదాకా వస్తే మీ పర్సనల్ కాంటాక్ట్స్‌తో దిగజార్చొద్దు. ఎమ్మెల్యేలకు అదే చెప్పాను. ప్రతిష్ఠ దిగజార్చొద్దని చెప్పాను. మీకు సమాజహితం ఆశయం లేకపోతే పార్టీలోకి రావొద్దు. తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణల్లో స్థానిక సంస్థల్లో మనవాళ్లు జెండా పెట్టుకుని గెలిచారు. కనీసం వాళ్లు నన్ను కలవలేదు. యుద్ధనౌక గద్దర్ దళిత కులానికి చెందిన గొప్ప కవి. ఆయనంటే నాకిష్టం. నా భావజాలం అలా ఉంటుంది.

మోదీ, ఆడపడుచులు నన్ను అర్థం చేసుకున్నారు

నా కోసం పనిచేసిన యువత బైక్ సైలెన్సర్లు పీకి హడావుడి చేసేవారు. ఈరోజు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. షేక్ హసీనాలాంటి మహిళలు, ఇళ్లలో నుంచి బయటకు రాని గృహిణులు నాకోసం పని చేస్తున్నారు. నన్ను నమ్మి నా వెంట నిలిచిన వీరమహిళలకు ధన్యవాదాలు. సగటు ఆడపడుచులు నన్ను అర్థం చేసుకున్నంతగా మోదీ నన్ను అర్థం చేసుకున్నారు. మళ్లీ ఎవరూ అంత అర్థం చేసుకోలేకపోయారు. రెండేళ్లుగా నా నవ్వు పోయింది. బాధ్యత అప్పగించిన తర్వాత బరువు పెరిగింది. 12 ఏళ్ల పోరాటం తర్వాత కూడా నన్ను విమర్శిస్తున్నారు. నేను ఏమి చేసినా సమస్యే. జుట్టు పెంచుకుంటే సమస్య.. గడ్డం పెంచితే సమస్య.. వాళ్ల టీఆర్‌పీలకు నేను రా మెటీరియల్ అయ్యాను. 12 ఏళ్లు నలిగిన తర్వాత వచ్చిన బలం, ఆత్మవిశ్వాసంతో తట్టుకుని నిలబడ్డాను. ఎన్నో లక్షల పెట్టుబడులు తెస్తున్నాను. రాయల్ ఎన్‌ఫీల్డ్ మొదలుకొని ఫైటర్ ప్లేన్స్, గూగుల్ వంటి కంపెనీలు వస్తున్నాయంటే రాజమండ్రిలోనే దానికి మూలాలు పడ్డాయి. జనసేన భావజాలం ఉన్న వాళ్లను రిక్రూట్ చేస్తాను. 2007-08లో అప్పటి యూత్‌కు రూపొందించిన స్ట్రక్చర్ ఈరోజు పార్టీకి దోహదపడింది. ఈరోజు ప్రతి నియోజకవర్గం, మండలంలో ఈ వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేయబోతున్నాను. మండలంలో, నియోజకవర్గంలో ఇన్‌చార్జిగా పెట్టాలంటే చాలామంది సాధక్‌లు గానీ, ఉద్యమిలు గానీ ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను బట్టే నిర్ణయం తీసుకుంటాను. 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒక్కో స్థానానికి పక్క జిల్లా నుంచి చీఫ్ అబ్జర్వర్‌గా పంపిస్తాను. వాళ్లతోపాటు ముగ్గురు సాధకులు, సపోర్టుగా మరో 20 మంది సాధకులను పెడతాం. వీళ్లందరినీ కూర్చోబెట్టి విభాగాలవారీగా అభిప్రాయాలు సేకరిస్తాం. దానికి సంబంధించిన ఫార్మాట్‌ను పంపిస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఒక ఇన్‌చార్జి, సపోర్టింగ్ టీమ్‌గా నలుగురు కార్యదర్శులు, కోశాధికారితో ఒక టీమ్ నియమిస్తాం. కొద్దిరోజుల్లోనే ఈ ప్రక్రియ ప్రారంభిస్తాం. ఇది కేవలం దరఖాస్తులు స్వీకరించడానికి నియమించిన కమిటీ. దీనికి ఎటువంటి అథారిటీ ఉండదు. మీరు నిలకడగా ఉండి నేను చెప్పిన స్ట్రక్చర్ ఫాలో అవ్వండి, సామాజిక మార్పు ఎందుకు రాదో చూద్దాం. ఈ రోజు ఒక్కొక్కరూ 200 సభ్యత్వాలను తీసుకురాగలిగారు. నాదెండ్ల మనోహర్ నియోజకవర్గంలో టైలర్ నాగరాజు ఉదయం నుంచి సాయంత్రం 4 వరకూ పనిచేసుకుని, అటుపై ఇంటింటికీ వెళ్లి పార్టీ గురించి వివరించి సభ్యత్వాలు చేశారు. నాకు అందరూ గుర్తు. పదివేలు మొదలుకుని 2 వేల సభ్యత్వం చేసిన వారి వరకూ నాకు గుర్తే. మాకు 20 వేల మంది సాధకులు, 10 వేల మంది ఉద్యోగులు ఉన్నారు చాలు.

కుల ఆధారిత రాజకీయాలు..

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు క్యాస్ట్ బేస్డ్ రిటన్ పాలిటిక్స్. ఇటువంటి వాటి మధ్య నేను మిమ్మల్ని కూర్చోబెట్టి సూచన ఇస్తున్నాను. అది ఫాలో అవ్వండి. లోపాలను ఎత్తి చూపి చర్చించే విభాగ విమోచన కమిటీ కూడా ఏర్పాటు చేస్తాం. ఏదీ సంతలా ఉండకూడదు. క్రమశిక్షణ ఉండాలి. మీరు నన్ను నమ్మండి. మీరు అనుకున్నది జరుగుతుంది.. అంతేగానీ.. అలాకాదండీ.. మనకు కమ్యూనిటీలో చాలా చెడ్డపేరు వచ్చేస్తున్నదండీ అనే మాటలొద్దు. నేరాలు-ఘోరాలు మాదిరిగా ఆరోజు రాత్రి ఏం జరిగిందంటే.. అనొద్దు. 20 వేలకు పైబడి సాధకులు ఉన్నారు. మీ అందరి మొబైల్స్‌కు వాట్సాప్ గ్రూపులకు నా నుంచి మెసేజ్‌లు వస్తాయి. పార్టీ సెంట్రల్ ఆఫీసు నుంచి ఆదేశాలు వస్తాయి. తేనెటీగల సమూహం మాదిరి స్థానిక ఎన్నికలకు సిద్ధమవ్వండి. మీరు వందమంది కూర్చుని గొంతెత్తితే మీ ఎదుట ఏ రౌడీ నిలబడలేడు. మీ 20 వేల మంది గొంతెత్తితే 5 కోట్ల మందిని నడిపే యంత్రాంగం కదలాలి. అది మీకు నేను ఇస్తున్నాను. ఇంకా కులాలుగా, ప్రాంతాలుగా వేరు చేస్తామంటే కుదరదు. ఒంగోలు కమిటీ రద్దు చేశాను. అక్కడ సాధించిన ఫలితాలు తక్కువ. గోల, గొడవలు ఎక్కువ.

# వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై వ్యూహం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 27:** రైతులు పండించిన కూరగాయలు, పండ్ల ఉత్పత్తులను నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా 'ఫార్మ్ టూ హోం' విధానం అమలుకు కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌తో పాటు తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేర్చేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగపడుతుందని తెలిపారు. మంగళవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు, ప్రాథమిక రంగంలోని ఆరు మిషన్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావాలను అంచనా వేస్తూ, ప్రాంతాల వారీగా పంటల సాగు అంచనా, అందుకు అనుగుణంగా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పీఎండీఎస్- హాఫ్‌మూన్ విధానాల్లో సేద్యం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉన్నప్పటికీ రైతులు నష్టపోకుండా పంటలకు కనీస మద్దతు ధర లభించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో కేంద్రం సహకారం కూడా తీసుకోవాలని, రాష్ట్రంలో చేపడుతున్న ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం కల్పించాలని స్పష్టం చేశారు. ఈ విధానంలో విజయవంతమైన రైతుల సేవల్ని వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..'కరువు ప్రాంతాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు చోట్ల పశువుల దాణా పండించేలా చూడాలి. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఆధునీకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. భూసార పరీక్షలు చేసి, ఏ పంటకు ఏ భూమి అనువుగా ఉందో రైతులకు తెలియజేయాలి. భూసార పరీక్షలు చేసి, వాటి వివరాలను ఆన్‌లైన్‌లోనూ రైతులకు అందుబాటులో ఉంచాలి. ప్రకృతి సేద్యం సహా ఎన్ఎంఎన్ఎ?ఫ పథకం అమలు కోసం కేంద్రానికి లేఖలు రాయాలి. రైతుబజార్లు, ప్రైవేట్ మార్కెట్లలో ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి. కృష్ణా, గోదావరి డెల్టా సహా వివిధ ప్రాంతాల్లో పంటలకు సాగునీటి సరఫరాపై దృష్టిపెట్టాలి. పురుగు మందుల వాడకాన్ని ఏ మేరకు తగ్గించగలమో అంచనా వేయాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి, సూక్ష్మపోషకాలను పెంచేలా చర్యలు తీసుకోవాలి. యుద్ధ ప్రభావం రసాయన ఎరువులు లభ్యతపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రకృతి సేద్యం వైపుగా రైతుల్ని ప్రోత్సహించాలి. ఈ విధానంపై



వర్సిటీల ప్రొఫెసర్లు, విద్యార్థులు క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి. రైతు సాధికార సంస్థ ద్వారా హార్వెస్టర్లు, విత్తన యంత్రాలు, ఇతర పరికరాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలి. డ్రోన్లు, ఫార్మింగ్ యంత్రాల వినియోగం మరింత పెంచాలి.'

లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్

రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్‌గా మార్చేందుకు రూ.40వేల కోట్లతో పూర్వోదయ పథకం అమలులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, రోడ్డు కనెక్టివిటీ, గోదాములు సహా మౌలిక సదుపాయాల నిర్మాణంతో పాటు రూ.60వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడులతో రాయలసీమలో ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేస్తాం. రాయలసీమలో అరటికి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పించాలి. తూర్పుగోదావరి జిల్లా దేవరాపల్లి సమీపంలో యాదవోలు వద్ద కోకో సిటీ ఏర్పాటు అంశాన్ని పరిశీలించండి. జూలై నాటికి మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేస్తాం. పులివెందులలో సెంట్రల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీని పూర్తిచేసి, త్వరలో వినియోగంలోకి తేవాలి. దీనికి అవసరమైన రూ.3కోట్లను తక్షణమే విడుదల చేసి కార్యకలాపాలు ప్రారంభించాలి. పశుదాణాతో పాటు సైలేజ్ గడ్డిని కూడా తక్కువ ధరకు అందుబాటులోకి తేవాలి. తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా పౌల్ట్రీల్లో కోళ్లు చనిపోకుండా చర్యలు తీసుకోవాలి.'

# జీపు ఫైట్'లో ఆ ఇద్దరు ఏం చేశారో ప్రపంచమంతా చూసింది

**క్రైం కౌంటర్ న్యూస్ మే 27:** '30 ఏళ్ల ఇండస్ట్రీ ఇక్కడ. ఈ సీటులో కూర్చుని ఎన్నో చూశాం. జీపు ఫైట్ వ్యవహారంలో ఆ యువకులు ఏం చేశారో ప్రపంచమంతా చూసింది' అని విజయవాడ నాలుగో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి యు.రామ్మోహన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్థానిక గురునానక్ కాలనీ టవర్ లేన్ రోడ్డులో జరిగిన జీపు ఫైట్ కేసులో మొదటి నిందితుడు బొల్ల ఓం తరఫున న్యాయవాది హరికృష్ణను ఉద్దేశించి న్యాయాధికారి ఈ వ్యాఖ్యలు చేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఓం జీపును తిరిగి ఇప్పించాలని, అతడి నుంచి సేకరించిన రక్త నమూనాలు, సీసీ కెమెరాల ఫుటేజీని, ప్రభుత్వాసుపత్రి రికార్డులను భద్రపరచాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. హరికృష్ణ వాదనలు వినిపిస్తూ.. నిందితుడి అనుమతి లేకుండా రక్తనమూనాలే కాదు, తల వెంట్రుకా తీసుకోకూడదని వాదించారు. పోలీసులు రికార్డుల్లో పేర్కొన్న సాక్షులు ఆ సమయానికి విమాన ప్రయాణంలో ఉన్నారన్నారు. పోలీసులు ఫ్యాబ్రికేటెడ్ రికార్డును కోర్టుకు సమర్పించారని ఆరోపించారు. న్యాయధికారి స్పందిస్తూ.. కేసు దర్యాప్తు జరుగుతోందని, చార్జిషీటు దాఖలు తర్వాత ఏం జరిగిందో తెలుస్తుందన్నారు. రక్తనమూనాల పరీక్షల వల్ల నిందితుడికే మేలు జరుగుతుందన్నారు. హరికృష్ణ ఇంకా వాదనలు వినిపిస్తుండగా 'ఒకసారి నా సీటులో కూర్చుని చూడండి, అప్పుడు తెలుస్తుంది. 30 ఏళ్ల ఇండస్ట్రీ ఇక్కడ. గుండె తరుక్కుపోతోంది. ఆ యువకులు ఇద్దరూ ఏం చేశారో ప్రపంచమంతా చూసింది' అని న్యాయాధికారి వ్యాఖ్యానించారు. తీర్పును బుధవారానికి వాయిదా వేశారు.

# కాలుష్యంతో విలవిల

**క్రైం కౌంటర్ న్యూస్ మే 27:** జీవనది గోదావరి కాలుష్య కాసారమైంది.. ఒకప్పుడు గలగలా ప్రవహించిన గోదావరి తల్లి నేడు పారిశ్రామిక వ్యర్థాలతో విలవిల్లాడుతోంది. పుష్కర స్నానమాచరించేందుకు వచ్చే భక్తులు ఇలాంటి నీటిలో స్నానం చేస్తే పుణ్యం సంగతి ఎలా ఉన్నా.. జబ్బులు మాత్రం వస్తాయి' అని అధికారులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. గోదావరి ప్రక్షాళనకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పర్యటనలో ఉన్న ఆయన.. రెండో రోజైన మంగళవారం ఉదయం పేపరు మిల్లు కాలుష్య జలాలు గోదావరిలో కలుస్తున్న ప్రదేశం, లంకల్లోని కాలుష్య జలాల మడులను బోటులో వెళ్లి పరిశీలించారు. కాలుష్యం ఇంత దారుణంగా ఉంటే మీరందరూ ఏమి చేస్తున్నారంటూ మంత్రి దుర్గేశ్, అధికారులను నిలదీశారు. పవిత్ర స్నానాలు చేసే నీళ్లు శుద్ధి చేయడానికి ఒక్క రూపాయి బడ్జెట్ కూడా ప్రతిపాదన లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. రహదారుల కంటే ముందు గోదావరి జలాల శుద్ధి జరగాలని అభిప్రాయపడ్డారు. నదిని మురికిగా ఉంచి భక్తులను స్నానాలు చేయమనడం అంటే వారిని వంచించడమేనని అన్నారు. పుష్కరాలకు దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు మురుగునీటిలో స్నానం చేస్తున్నామనే బాధ కలగకూడదన్నారు. రాజమహేంద్రవరంలో 75 ఎంఎల్‌డీ సీవరేజీ ఉత్పత్తి అవుతుంటే కేవలం 30 ఎంఎల్‌డీ మాత్రమే శుద్ధి చేస్తున్నారని, అది కూడా పూర్తిగా జరగడం లేదని చెప్పారు. వాటిలో 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయని చెప్పారు. 45 ఎంఎల్‌డీ మురుగునీటిని ఎలాంటి శుద్ధి లేకుండా నేరుగా గోదావరిలో కలిపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరం వద్ద గోదావరి నదిలో కలుస్తున్న ఆంధ్రా పేపరు మిల్లు పరిశ్రమ కాలుష్య జలాలను చూసి నిశ్చేష్టులయ్యారు. ఆ సంస్థ రూ.500 కోట్లు లాభాలు గడిస్తున్నా ప్రభుత్వానికి కట్టాల్సిన రూ. 13 కోట్ల పన్ను బకాయిలను మాత్రం చెల్లించడంలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా కాలుష్య నియంత్రణ మండలి మిల్లు యాజమాన్యానికి కనీసం ఒక్క నోటీసు కూడా ఎందుకు పంపించలేదని ప్రశ్నించారు. పన్ను బకాయిలు, కాలుష్యంపై ప్రశ్నిస్తే తాము 3 వేల మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని యాజమాన్యం సాకులు చెప్పడం సరికాదన్నారు. పర్యావరణాన్ని రక్షించడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. గోదావరిలోకి మురుగునీరు కలవ కుండా అత్యుత్తమ టెక్నాలజీతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మాణానికి నిధులు కేటాయించాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

సంవత్సరం కాదు.. ఆరు నెలలే టైముంది

గోదావరి పరిశీలన అనంతరం మునిసిపల్ కార్పొరేషన్‌లో అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గోదావరి పుష్కరాలు 6 జిల్లాల పరిధిలో జరుగుతాయి. ట్రయల్ రన్‌గా జూన్ 25 నాటికి మోడ్రన్ పుష్కర పంచాయతీ సిద్ధం చేయాలి. రెండు ఘాట్లను పూర్తి స్థాయిలో నిర్మించాలి. ఒక పైలట్ ప్రాజెక్టుగా ఈ పని చేయాలి. మీరంతా పుష్కర పనులకు ఏడాదికాలం ఉందనుకుంటున్నారు కానీ, వర్షాకాలం తీసేస్తే కేవలం 6 నెలలు మాత్రమే పుష్కర పనులకు సమయం ఉంటుంది. ఇన్ని పనులు సాధ్యమా? పుష్కరాల నిర్వహణకు సుమారు రూ. 8,800 కోట్లు అవసరం. పుష్కర జిల్లాల పరిధిలో రూ. 1,080 కోట్ల అంచనా వ్యయంతో 1,324 కిలోమీటర్ల మేర రోడ్లు అభివృద్ధికి రూ. 889 కోట్లతో పనులు ప్రతిపాదనల్లో ఉన్నాయి. కనెక్టివిటీని పెంచేందుకు రూ. 975 కోట్ల వ్యయంతో 850 కిలోమీటర్లు రోడ్లు వేయాల్సి ఉంటుంది. జనసందోహం అంతా కేవలం రాజమండ్రికే పరిమితం కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలకు వికేంద్రీకరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పుష్కరనగర్‌లు, పుష్కర పంచాయతీలు ఏర్పాటు చేయాలి. ఇందులో భాగంగా ఒక పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని జూన్ 25 నాటికి సిద్ధం చేయాలి' అని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సినిమా



## నాకు మొదట పెట్టిన పేరు వేరే..

నందమూరి తారక రామారావు జూనియర్ (జూ. ఎన్టీఆర్) తన తాతగారు, దివంగత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు (సీనియర్ ఎన్టీఆర్)తో తనకున్న అమూల్యమైన అనుబంధాన్ని, తన పేరు మార్పు వెనుక ఉన్న చారిత్రక ఘట్టాన్ని ఓ ఇంటర్వ్యూలో వివరించారు. ఓ ఉదయం తాను సీనియర్ ఎన్టీఆర్ గారిని కలవడానికి వెళ్ళిన సందర్భాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ వాతావరణం, అక్కడి దైవత్వం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, గుడిలో ఉన్న అనుభూతి కలిగిందని తెలిపారు. కాషాయ వస్త్రాల్లో కూర్చుని ఉన్న తాతగారు తనను "ఏమిటి మీ పేరు?" అని అడిగారని, తాను తారక్ రామ్ అని బదులిచ్చానని చెప్పారు. తన నాయనమ్మ బసవరామ తారకం పేరుతో కలిసి ఉంటుందని తారక్ రామ్ అని పెట్టారని వివరించారు. అయితే, సీనియర్ ఎన్టీఆర్ వెంటనే తన తండ్రి హరికృష్ణను పిలిచి, "ఈ అబ్బాయి పేరు మార్చాలి, నందమూరి తారక రామారావుగా మార్చండి" అని ఆదేశించారని తెలిపారు. ఆ క్షణం నుంచి తన జీవితంలో కొత్త అధ్యాయం మొదలైందని జూ. ఎన్టీఆర్ పేర్కొన్నారు. పేరు మార్పుతో మొదలైన ఈ అనుబంధం ఒక సంవత్సరం పాటు కొనసాగిందని, తాతగారు తనను బంగారంలా చూసుకున్నారని భావోద్వేగంగా పంచుకున్నారు. ఈ అనుబంధం అపురూపమైనదని, ఆ సమయంలో తాను, తాతగారు మాత్రమే ఉండేవారని, మూడో వ్యక్తికి తావులేదని వివరించారుబ్రహ్మర్షి విశ్వామిత్ర హిందీ వెర్షన్‌లో తాతగారే తనను భరతుడిగా వేషం వేయించి, అరకు తీసుకెళ్లారని తెలిపారు. అదే సినిమాకు ఆయనే దర్శకుడని, డబ్బింగ్ సమయంలో తాతగారే థియేటర్‌లో కూర్చుని తనతో డబ్బింగ్ చెప్పించారని గుర్తుచేసుకున్నారు. ఆ చిత్ర షూటింగ్ సమయంలో తాతగారు నాన్-వెజిటేరియన్ తినేవారు కాదని, సాయంత్రం 5:30 కల్లా భోజనం చేసి 7:00 గంటలకు నిద్రపోయేవారని, అయితే తనకు నాన్-వెజ్ లేకుండా ముద్ద దిగదని తెలిపారు. దీంతో రాత్రి 8:30 గంటలకు ఒక సహాయకుడు నాన్-వెజ్ భోజనం తీసుకొచ్చేవారని, అప్పటి వరకు నిద్రపోయినట్లు నటిస్తూ, భోజనం రాగానే తాతగారు లేచి పక్కన తాను తినేవరకు కూర్చునేవారని జూ. ఎన్టీఆర్ తెలిపారు. ఉదయాన్నే తాతగారికి మసాజ్ చేసిన తర్వాత, తనను కూడా తీసుకెళ్లి మీగడ స్నానం చేయించేవారని చెప్పారు. తర్వాత తన తల్లి వండిన నాన్-వెజ్ వంటకాలు తాతగారికి నచ్చడంతో, నిత్యం తన తల్లి నుంచే క్యారేజీ వెళ్ళేదని, ఆ తర్వాత తన తల్లిని తాతగారు పిలిపించారని వివరించారు. అప్పుడు సీనియర్ ఎన్టీఆర్, తన తల్లితో "ఎంత కాలం దూరం ఉన్నామో పట్టించుకోకండి. నా వంశోద్ధారకుడు నీ కడుపున పుట్టాడు. నా అంతటి వాడిగా అతన్ని తీర్చిదిద్దడంలో నీ వంతు బాధ్యత నువ్వు నిర్వర్తించమ్మ, నా వంతు బాధ్యత నేను నిర్వర్తిస్తాను" అని చెప్పారని గుర్తుచేసుకున్నారు. తాతగారు చనిపోయినప్పుడు ఈ మాటలపై తనకు కోపం వచ్చిందని, అనాథగా వదిలేసి వెళ్ళిపోయారని బాధపడినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు వయసు పెరిగిన తర్వాత ఆయన మాటల అర్థం తెలుస్తోందని, "ఎన్టీఆర్" అనే మూడు అక్షరాలు, తన పోలికలు ఇచ్చి ఆయన తన బాధ్యతను నిర్వర్తించారని, ఇప్పుడు తన వంతు బాధ్యతను తాను నిర్వర్తించుకోవాలని జూ. ఎన్టీఆర్ భావోద్వేగంగా ముగించారు.



# నేరేడు పండ్లు తింటున్నారా..?

వేసవి కాలం ప్రారంభం కాగానే మార్కెట్లో మామిడి పండ్లతో పాటు చిన్న, ముదురు ఊదా రంగులో మెరిసిపోయే నేరేడు పండ్లు కనిపించడం మొదలవుతాయి. తీపి, పులుపు కలగలిసిన వినూత్న రుచితో ఉండే ఈ పండ్లను చాలా మంది కేవలం కాలక్షేపం కోసమో లేదా నాలుక రుచి కోసమో తింటుంటారు. కానీ ఆయుర్వేదంలో నేరేడు పండును ఒక గొప్ప సర్వరోగ నివారిణిగా, ఔషధంగా పరిగణిస్తారని మీకు తెలుసా? మండే ఎండలు, వడదెబ్బల నడుమ.. ఈ చిన్న పండు ఏసీలా శరీరాన్ని లోపలి నుండి చల్లబరచడమే కాకుండా తీవ్రమైన వ్యాధుల నుండి ఇనుప గోడలా కాపాడుతుంది. వేసవిలో నేరేడు పండు తినడం వల్ల శరీరంలో జరిగే ఆ అద్భుతమైన మార్పులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం:మధుమేహ రోగులకు సహజ అమృతం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో నేరేడు పండు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో జాంబోలిన్ అనే ప్రత్యేక మూలకం ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలోని పిండిపదార్థం అంత త్వరగా చక్కెరగా మారకుండా నిరోధిస్తుంది. ఈ పండు మాత్రమే కాదు.. నేరేడు గింజల పొడి కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి మార్కెట్లో విపరీతంగా అమ్ముడవుతోంది.


కడుపు సమస్యలకు శాశ్వత పరిష్కారం

వేసవి కాలంలో మన జీర్ణశక్తి చాలా బలహీనపడుతుంది. దీనివల్ల గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు రావడం సర్వసాధారణం. నేరేడు పండులో ఫైబర్, రాగి పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను పటిష్టం చేసి, కడుపు నొప్పి, విరేచనాల సమస్య నుండి తక్షణ ఉపశమనాన్ని ఇస్తాయి.ఎండలోనూ ముఖానికి సహజమైన కాంతి

నేరేడు పండులో విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి వేసవిలో సూర్యుని నుండి వెలువడే హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండు సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు, మరకలు మాయమై చర్మం కాంతివంతంగా మారుతుంది.

గుండెపోటు, రక్తపోటు ప్రమాదాలకు బ్రేక్

ఈ చిన్న పండులో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది హై బీపీని అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. నేరేడు పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తద్వారా గుండెపోటు,



పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

నీరసం మాయం.. రక్తం పెంపు

ఎండల తీవ్రత కారణంగా వేసవిలో మనం చాలా త్వరగా అలసిపోతుంటాం, నీరసం ఆవహిస్తుంది. నేరేడు పండులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలనువేగంగా పెంచుతుంది. ఇది రక్తహీనతసమస్యను దూరం చేస్తుంది. దీనితో పాటు ఇందులోని విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూస్తుంది.

ప్రకృతి వేసవి తాపం నుండి మనల్ని రక్షించడానికి ఇచ్చిన అద్భుతమైన కానుక నేరేడు పండు. కేవలం రుచి కోసమే కాకుండా పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సమ్మర్‌లో నేరేడు పండ్లను మీ డైట్‌లో భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

# ఇవి ఎండాకాలంలో దేవుడిచ్చిన వరం..



వేసవి కాలం ప్రారంభం కాగానే అందరికీ గుర్తుకు వచ్చేది తాటి ముంజలు. ప్రకృతి ప్రసాదించిన ఈ పండు వేసవి తాపాన్ని తీర్చడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని వైద్యులు చెబుతారు. నిజానికి, తాటి ముంజలను వైద్యులు దేవుడిచ్చిన వరంగా అభివర్ణిస్తారు.పోషక విలువలు, శారీరక ఉపశమనం: తాటి ముంజల్లో బీ విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తాటి ముంజలు అధిక నీటి కంటెంట్‌ను కలిగి ఉండటం వల్ల, శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడతాయి. శరీరానికి అవసరమైన ద్రవాలను అందించి, వేసవి తాపం నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి.

ఔషధ గుణాలు, చర్మ సంరక్షణ:

తాటి ముంజల గుజ్జుకు ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. కాలిన గాయాలకు, మచ్చలకు పాలపొడితో కలిపి పూతగా వాడటం వల్ల అవి తగ్గుతాయి. అలాగే, ఇది మోహానికి సహజమైన కాంతిని అందించడానికి కూడా తోడ్పడుతుంది.క్యాన్సర్ నివారణ, జీర్ణవ్యవస్థ ఆరోగ్యం:

తాటి ముంజల్లో ఫైటోకెమికల్స్, ఆంథోనిన్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రొమ్ము క్యాన్సర్లతో పాటు ఇతర కణితులు రాకుండా నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణకోశ సమస్యలతో బాధపడేవారికి కూడా తాటి ముంజలు ఉపశమనం కలిగిస్తాయి. ఇన్‌డైజేషన్ వంటి సమస్యలను తగ్గించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

ప్రత్యేక ఆరోగ్య ప్రయోజనాలు:

లేత తాటి ముంజలు వికారం తగ్గించడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా, గర్భిణులలో గర్భధారణ ప్రారంభ దశలో వచ్చే వాంతులు, వికారాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. చికెన్‌పాక్స్ వచ్చినప్పుడు లేదా వేసవిలో వచ్చే చెమటకాయలు (ప్రిక్లీ హీట్) వంటి చర్మ సమస్యలకు కూడా తాటి ముంజలు సాంప్రదాయకంగా వాడబడుతున్నాయి. ఇవి చర్మాన్ని చల్లగా ఉంచి ఉపశమనాన్ని అందిస్తాయి.

బరువు తగ్గడంలో పాత్ర:

బరువు తగ్గాలనుకునే వారికి తాటి ముంజలు ఒక అద్భుతమైన ఆహారం. వీటిలో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల, తక్కువ కేలరీలతో కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇది ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేసి, అనవసరమైన ఆహారం తీసుకోవడాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

సాంస్కృతిక, ఆర్థిక ప్రాముఖ్యత:

తాటి ముంజలు గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలంలో ముఖ్యమైన ఆహార వనరు. పొలాల గట్లపై ఉండే తాటి చెట్ల నుంచి వీటిని సేకరించి అక్కడికక్కడే ఆరగించడం ప్రజల సంప్రదాయం. నగరాలు, పట్టణాల్లో కూడా వీటి వ్యాపారం విస్తృతంగా సాగుతోంది. పెద్దలకు తాటి ముంజలు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తాయి. ఒకప్పుడు ఇవి ఆకలిని తీర్చడానికి, జీవనోపాధిని కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడేవి. రెండు నెలల తర్వాత ఇవే పండ్లుగా మారి, తాటికాయలుగా, టెంకలుగా మారి, రకరకాలుగా ఉపయోగపడేవి. డాక్టర్లు కూడా వేసవి వడగాడ్పుల నుంచి రక్షణ పొందడానికి తాటి ముంజలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. చిన్నలకు, పెద్దలకు అన్ని విధాలుగా ఆరోగ్యకరమైన, చలవ చేసే ఆహారం తాటి ముంజలు.

# బుడ్డోడి కోసం ఏకంగా 3 బ్రహ్మాస్త్రాలు సిద్ధం చేశాం..

ఐపీఎల్ 2026 సీజన్ లో నేడు జరగబోయే అత్యంత ఉత్కంఠభరితమైన ఎలిమినేటర్ పోరుకు సర్వం సిద్ధమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య న్యూ చండీగఢ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ చావో రేవో సమరంలో రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని అడ్డుకునేందుకు తాము మూడు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసినట్లు హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్పష్టం చేశాడు.ఆ ఒక్క ఆటగాడి కోసం ప్రత్యేక కసరత్తులు..

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్ లో ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ పై ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి మంచి ఊపులో ఉంది. అయితే, ప్లేఆఫ్స్ మ్యాచ్ అనేది పూర్తిగా భిన్నమైనదని, ఇక్కడ పాత రికార్డులకు విలువ ఉండదని ప్యాట్ కమిన్స్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా రాజస్థాన్ జట్టులోని 15 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ఒంటిచేత్తో మ్యాచ్ ను మలుపు తిప్పగలడని కమిన్స్ కొనియాడాడు.గత మ్యాచ్ లో వైభవ్ హైదరాబాద్ బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ ఒక అద్భుతమైన శతకాన్ని నమోదు చేశాడు. ఆ చేదు జ్ఞాపకాలను దృష్టిలో ఉంచుకునే ఈ సారి అతని కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నట్లు కమిన్స్ తెలిపాడు. కేవలం ఒక్క వ్యూహంతోనే మైదానంలోకి దిగితే వైభవ్ లాంటి విధ్వంసకర ఆటగాడిని ఆపడం సాధ్యం కాదని, అందుకే తాము ప్లాన్-ఎ తో పాటు ప్లాన్-బి, ప్లాన్-సి లను కూడా సిద్ధం చేసుకున్నట్లు ఒక ప్రత్యేక ముఖాముఖిలో వెల్లడించాడు.

పాత విజయాలు ఇస్తాయి.. కానీ ప్రతి మ్యాచ్ కొత్తదే! లీగ్ దశలో రాజస్థాన్‌పై సాధించిన రెండు విజయాలు తమ జట్టుకు మానసికంగా ఎంతో మేలు చేస్తాయని కెప్టెన్ అంగీకరించాడు.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.